Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Friday, 21-5-43 No. 42

జపానుపై మిత్రరాజ్యాల విజృంభణ

రష్యా విమానాశ్రయాలు ఉపయోగింపబడునా?

చర్చిలు ప్రసంగంపై అమెరికా ప్రముఖుల అభిప్రాయాలు

లండను, మే 20:—

న్యూయార్కు నందలి రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు నిన్న కాంగ్రెసు మహాసభలో గావించిన ఉపన్యాసమును అమెరికా యందలి శ్రోతలందరు కొనియాడిరి. చర్చిలుగారు తన ప్రజాహితజీవనమునందు గావించిన ఉపన్యాసములలో నిది చాల గొప్పదియు, అత్యంత ప్రాముఖ్యము వహించునదనియు వారు చెప్పిరి. జపాను ఓడిపోవు వరకు బ్రిటను పోరాడునని చర్చిలు గావించిన వాగ్దానము సకాలమున గావింపబడినదిగా తలంపబడుచున్నది. ఎందువల్ల నన గా, హిట్లరు ఓడిపోయిన మీదట బ్రిటను తన సేనలను కొంతవరకు తగ్గించవచ్చునను భయమువల్ల అమెరికాలో దురభిప్రాయము లేర్పడియుండెను. ఈదురభిప్రాయములను తొలగించుట కిట్టి వాగ్దాన మవసరమని వాషింగ్టను బృందములు తలచియుండిరి. యుద్ధవ్యూహరచనా విధానము విషయమై అత్యంతము అసంతృప్తి జెందియున్న కాంగ్రెసు సభను చర్చిలు యెదుర్కొనవలసియుండునని మాకు వారు చెప్పుచుండిరి.

స్టాలిను, జనరల్ చాంకైషేక్ గారలను త్వరలో కలిసికొనుట వీలగునని చర్చిలు వెలిబుచ్చిన ఆశను, సాధారణ అమెరికను ప్రజలుగూడ వెలిబుచ్చిరి. యూబోట్లు ఉపద్రవమునగూర్చి చర్చిలు చెప్పిన మాటలకలన నావలకొరత విషయమై గావింపబడినవిమర్శలు ఆగిపోవు నవకాశము కలదు.

రష్యాలో విమానస్థావరములకై ప్రయత్నము

జపానుపై దండయాత్ర గావించుటకుగాను రష్యాయందలి విమానాశ్రయములనుపయోగించుకొనవలెనని బ్రిటను అమెరికాలు స్టాలినును ప్రోత్సాహముచేయ బ్రయత్నింపవచ్చునని చర్చిలు ఉపన్యాసమును బాగుగా చదివినమీదట కొందరు రాజ్యాంగ విమర్శకులు చెప్పిరి. స్టాలిను, జనరల్ చాంకైషేక్ గారలతో ప్రెసిడెంటు రూజువెల్టు, చర్చిలు జరుపదలచిన సమావేశము ఈ ఉద్దేశ్యముతోనే యైయుండునని వారనుచున్నారు.

ఉపన్యాసమును విన్నవారు

వాషింగటను, మే 20:—

చర్చిలు కాంగ్రెసులో నుపన్యసించినప్పుడు ప్రసిడెంటు రూజువెల్టు, విండ్సరు ప్రభువంపతులు, భారత సర్వసేనాధిపతియగు ఫీల్డు మార్షలు సర్ ఆర్చిబాల్డు వావెలు, ఈస్టరను నౌకాదళ పతియగు అడ్మిరల్ సోమర్‌విల్లీ, ఎయిర్‌మార్షలు సర్ రిచర్డు పర్సీ మున్నగు వారు హాజరై ఉపన్యాసమును వినిరి.

చర్చిలుకు బ్రహ్మాండమగు స్వాగతము

వాషింగ్‌టను, మే 20:—

నేడు చర్చిలు కాంగ్రెసుకు బ్రహ్మాండమగు స్వాగతము పైసిడెంటు రూజువెల్టుకుగూడ యెప్పుడు నొసంగబడియుండలేదు. ఆయన కాంగ్రెసు సభలో ఉపన్యసించుటకు ఇది రెండవసారి. ఆయనకు స్వాగతమొసంగుటకై సభవారొక్కమ్మడిగా లేచి నిలుచుండిరి. రాజమార్గములలో ఆయన వెళ్లినప్పుడు, ఆయనకు జరిగిన మర్యాద అపూర్వముగా నుండెను.

చర్చిలుగారి ఉపన్యాసమును విన్నవారు ఉత్సాహముతో దానిని శ్లాఘించిరి. చర్చిలు తెలిపిన భావములకు చాలమంది సెనెటర్లు ఆమోదము తెలిపిరి.

జపాను వినాశము

'జపాను నాశము చేయబడునని చర్చిలు వాగ్దానము గావించెను' అను నర్థమువచ్చు శీర్షికలు న్యూయార్కు సాయంతన పత్రికలలో నిండియుండెను.

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్

జపాను ఓడిపోవువరకు యుద్ధముచేయుటకు బ్రిటను సిద్ధముగా నున్నదని చర్చిలు గావించిన వాగ్దానము అమెరికాయందలి బాధ్యతారహితమును, అజ్ఞానపూరితము నగు విమర్శలను దుర్భ్రమలను తొలగించునని న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్ వ్రాయుచున్నది.

న్యూయార్కు టైమ్సు

న్యూయార్కు టైమ్సు యిట్లు వ్రాయుచున్నది:—

హిట్లరు ఓడినతరువాత జపానును అమెరికా ఒంటరిగా నెదుర్కొనవలసి వచ్చునను ఆరోపణలకు చర్చిలు ప్రత్యుత్తరమొసంగి, ఈ భ్రమలను తొలగించెను. దూరప్రాచ్యములో బ్రిటనుకు చాలనష్టము కలిగెను. ఈ నష్టమును బ్రిటను తొలగించుకొనవలసియున్నది. యుద్ధమునుండి తొలగుటకు ఇండియా, ఆస్ట్రేలియా దేశములు సామ్రాజ్యములో నంతర్భాగమగు అధినివేశములుగా నెట్లుండగలవు? ఈ కారణముచేత దూరప్రాచ్యయుద్ధములో బ్రిటను చాల శ్రద్ధ వహింపవలసియున్నది. ఇండియాలో చాల సైన్యములు కేంద్రీకరింపబడియున్నవి. మధ్యధరాసముద్రము నిష్కంటకమగుటచే యిండియాకు ఇంకను సహాయము పంపుటకు వీలగును. భారతసర్వసేనాధిపతి, ఇతరసేనానాయకులు వాషింగ్టనులోనుండుటచేతగూడ జపాను మసియగువరకు యుద్ధము సాగింపబడునను నమ్మకము కలుగుచున్నది.

వాషింగ్టన్ పోస్టు

జపాను నాశమగువరకు యుద్ధముచేయు సంకల్పమును చర్చిలు స్పష్టముగా ప్రకటించెననియు, బర్మా, మలయాలలో కలిగిన అపజయమునకు బ్రిటను తప్పక కనితీర్చుకొనుననియు, వాషింగ్టనుపోస్టు వ్రాయుచున్నది. "చైనాకు ఎక్కువ సహాయము పంపబడునని చర్చిలు ప్రకటించెను. కనుక పసిఫిక్‌లోను, అట్లాంటిక్‌లోను గట్టిదెబ్బలు కొట్టవలసినచో అమెరికావారు ఆయుధసామగ్రి ఉత్పత్తి హెచ్చింపవలెను." అని వాషింగటను పోస్టుపత్రిక వ్రాయుచున్నది.

ఇండియాలో అరెస్టులు శిక్షలు

కామన్సుసభలో ఎమెరీ ప్రకటన

డెబ్బలశిక్షలవిషయమై వివరాలు తెలియవు

లండన్, మే 20:—

కామన్సుసభలో నేడు ఇండియామంత్రి ఎమెరీగారి క్రింది ప్రకటన గావించిరి:—

భారతదేశంలో కాంగ్రెసు ఉద్యమ సందర్భమున మార్చి 15 తేదీవరకు గైదు చేయబడినవారి మొత్తం సంఖ్య 34895. డిటెయిను చేయబడినవారిసంఖ్య. 11623మార్చి 1 తేదీన జైలులో నున్నవారిసంఖ్య 23079. కాంపరిమితి లేకుండ డిటెయిను చేయబడినవారిసంఖ్య 8 వేలకు కొంచెము హెచ్చు. పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రి సంఖ్యలు వీనిలో చేరియుండలేదు.

శిక్షింపబడిన స్త్రీలసంఖ్య

సారెన్సన్ గారిప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఎమెరీగారిట్లు చెప్పిరి:—

స్త్రీల అరెస్టుల విషయమై విడిగా లెక్కలు అందుబాటులో లేవు. దెబ్బల శిక్షలు విశేషముగా హెచ్చినట్లు నేను నమ్మను. 18 ఏండ్లకు లోబడిన పిల్లలకొసంగబడిన దెబ్బలశిక్షల విషయమై విడిగా లెక్కలు అందుబాటులో లేవు. రాష్ట్రీయాధికారులకు చాలా యిబ్బంది గలుగకుండ యిట్టి లెక్కలను తెప్పించుటకు వీలులేదు.

సారెన్సన్ : ఇట్టి శిక్షలు బ్రిటనులో సహింపబడునా?

ఎమెరీ : బ్రిటనులోగూడ నిట్టిశిక్షలున్నవని నేను నమ్ముచున్నాను.

ఆహారపదార్థముల రేషనింగు సలహాదారుడు

న్యూఢిల్లీ, మే 20:—

ఆహారపదార్థముల రేషనింగు విషయమై సలహా నొసగేందుకు నియమింపబడిన ఉద్యోగి డబ్ల్యూ. హెచ్. కిర్బీగారు ఇండియాకు వచ్చి తమ ఉద్యోగమును స్వీకరించారు. ఆతడు లండనులో రెండేండ్లకాలము ఆహారపదార్థముల రేషనింగు పరిపాలనాధికారిగా నుండెను.

నౌకా నిర్మాణానికి గ్రాంటు

వాషింగ్టను, మే 20:—

నౌకానిర్మాణమునకుగాను 2946 కోట్లు 30 లక్షల డాలర్లను మంజూరుచేస్తూ అమెరికను ప్రతినిధులసభ యీవారాళ ఒక ప్రతిపాదనను ఆమోదించెను. ఒక సంవత్సరానికి యింత గొప్ప మొత్తం అమెరికా చరిత్రలో యెన్నడూ ప్రత్యేకింపబడలేదు.

దండయాత్రకుగాను 10 లక్షల టన్నుల నావలను నిర్మించుటకు అధికారమొసగుచూ సెనేటులో ఒక శాసనం యీవారాళ ఆమోదింపబడి శ్వేతభవనానికి పంపబడెను. ఇందుకు ఖర్చు 170 కోట్ల డాలర్లు పట్టును.

పసిఫికు యుద్ధసంఘ సమావేశానికి చర్చిలుకు ఆహ్వానం

వాషింగటను, మే 20:—

పసిఫిక్కు యుద్ధమండలిని నేడు గురువారం ప్రెసిడెంటు రూజువెల్టు ఆకస్మికంగా సమావేశపరచెను. ఈ సమావేశమునకు చర్చిలును ఆహ్వానించెను.

నేడు సాయంకాలం చర్చిలుగారు అమెరికాలోనున్న బ్రిటిషుంగ్యాల ప్రతినిధులందరితోను తమ సైనికశాఖల ఉద్యోగులతోను కలసి మాట్లాడెను.

రూజువెల్టు-చర్చిలు సంభాషణలు

లండను, మే 20:—

న్యూయార్కు రేడియోలో ఇట్లు చెప్పబడెను:-

చర్చిలున్నూ రూజువెల్టున్నూ తమ సైనిక వ్యవహారప్రవీణులతో సహా సమావేశమై నేడుకూడా వాషింగటను నగరంలో చర్చలు జరుపుచున్నారు.

విజయంతోపాటు శాంతిని సాధించవలెను — ఈడెను

లండను, మే 20:—

చర్చిలుగారు హాజరుగానేనుండున కాన్సర్వేటివు పార్టీసభలో నేడు ఈడెనుగారు ఉపన్యసించుచు ఇట్లుచెప్పిరి:—

నేటికాలపు ఆంగ్లేయులలో చర్చిలుగారు మహోత్తమ పురుషుడు

మనబలం హెచ్చుతున్నది

అట్లాంటికుక్కు సముద్రంలో మన నావల నష్టం తగ్గుతోంది. మన నౌకానిర్మాణం హెచ్చుతోంది. శత్రు బలాంతర్గాములు ఎక్కువగా ముంచివేయబడుచున్నవి.

విమానబలంలో మన బాంబువిమానాల సంఖ్య హెచ్చుతోంది. హిట్లరున్నూ గోబెల్సున్నూ మనలనుగూర్చి ఏమేమి పల్కుచుండినప్పటికి మన బాంబు విమానాల బలం హెచ్చుతోంది. కొలదిమాసాలు గడచినతోడనే మన విమానదాడి దెబ్బను శత్రువులు రుచిచూస్తారు. జర్మనీమీద అహోరాత్రాలు బాంబులు వేస్తాం. ఇటలీనికూడా విడిచిపెట్టం.

ప్రపంచంలోని అనేక రాజ్యాల ద్రవ్యమును జర్మనులు హరించారు. నోరింగ నీవాని కారిశాలలలో యీ సయ్యిర్యాన్ని గుహలో దాచినట్లుగా దాచిఉంచాడు.

శాంతిని సాధించడం

ఈ యుద్ధములో మనము గెల్చినతోడనే నిద్రపోకూడదు. శాంతి సంస్థాపనకు మన మంతా గట్టి ప్రయత్నాలు చెయ్యవలెను.

ఏదైనా అంతర్జాతీయ సమితిని మనము ఏర్పాటు చేస్తే యీ అంతర్జాతీయ సమితియొక్కమాట చలామణి అయ్యేటట్లు చేయగల సైనికబలం అట్టిసమితికి ఉండాలి.

పైర్వతిపసిఫిక్కు రంగంలో జపాను వారి పురోగమనం అరికట్టబడెను. ఉత్తర పసిఫికు రంగంలో అలూషియను దీవులలో జపానుసేనలపై దండయాత్ర జరుగుచున్నది.

జర్మనుమీద రష్యా విమానాలు కూడా దాడి సాగించుచున్నవి.

చైనాలో శత్రువు బాగా ఇక్కటింపబడుచునే యున్నాడు.

జపానుతో యుద్ధము

పసిఫిక్ కౌన్సిలుసభ్యులతో చర్చిలు రూజ్వెల్టుల చర్చ

న్యూయార్కు, మే 20:—

చర్చిలు రూజ్వెల్టుగార్లు పసిఫిక్ కౌన్సిలు సభ్యులతో కలసి ముఖ్య విషయములను గురించి సంప్రతించిరి. జపానుతో నాగించవలసిన సమరమును గురించి బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రముల సైనికాధికారులు ఇప్పుడు ఎట్టినిర్ణయమునకు వచ్చిరో ఆనిర్ణయమును చర్చిలు రూజువెల్టుగార్లు కౌన్సిలు సభ్యులకెరిగించి యుందురు కనడా ప్రధాని మెకెంజీకింగుగారు బ్రిటిషు రాయబారియగు హాలిఫాక్సు ప్రభువు చైనా విదేశాంగమంత్రియగు సూంగుగారును సంభాషణలలో పాల్గొనిరి.

చైనాకు యెక్కువసహాయము చేయుదునని చర్చిలుగారు చేసిన ప్రకటన మీకు సంతృప్తి కలిగించినదా అని అడుగగా సూంగుగారా ప్రశ్నను తప్పించుకొనిరి అని హాలిఫాక్సుగారు చెప్పిరి.

సమావేశానంతరము రూజ్వెల్టుగారిని కలసికొని పత్రికావిలేఖరు లడుగగా తమ కౌకలియగుచున్నదని చెప్పిరే గాని చర్చ జరిగిన విషయములను కొంచెమైనను వెల్లడిచేయలేదు.

జపాను నౌకాదళమునకు దీటైన నౌకాదళము

జపాను నౌకాదళమును ఎదిరించుటకు పసిఫికులో అమెరికా సంయుక్తరాష్ట్రములు తగినంత నౌకాదళమును సంపకలిగియున్నది క్రొత్తరకపు బ్రహ్మాండమగు యుద్ధనావలను, క్రూయిజర్లు డిస్ట్రాయర్లు మొదలగు యుద్ధనావలను విమానవాహక నావలను క్రొత్తగా తయారుచేసెను. క్రూయిజర్లు కొన్ని నౌకాయుద్ధములలో మునిగియుండుటవల్ల క్రూయిజర్లు అమెరికనులకు కొంచెము తక్కువగా నున్నను డిస్ట్రాయర్లు కావలసినన్నియున్నవి.

పోలెండు - జెకోస్లోవేకియా సమాఖ్య ప్రయత్నాలు

వాషింగటను, మే 19:—

జెకోస్లోవేకియా ప్రెసిడెంటగు డా॥ బెనిసుగారు అమెరికాలోని వాషింగటను నగరంలో నేడు ఇట్లుపన్యసించిరి.

జెకోస్లోవేకియాను పోలెండును ఒక్క సమాఖ్యలోనికి చేర్చుటకై లండనులో సమావేశములు జరుగుచున్నవి. కాని, రష్యా పోలెండు వివాదములు ప్రస్తుతం పరిష్కరింపవలసి వచ్చుటవల్ల పైజెప్పిన సమాలోచనలు తాత్కాలికంగా నిలిపివేయబడినవి. ఈ రెండు రాజ్యాలున్నూ ప్రక్కనున్న రష్యాతో సఖ్యతగా ఉంటేనే తప్ప ఒక్క సామాఖ్యలో చేరియుండగలవు.

నాల్గవసేనలోని భారతసైనికులు

ఇంగ్లాండుకు ఆహ్వానింపవలెనని కామన్సులో సూచన

లండను, మే 20:—

విశేషపరాక్రమము ప్రదర్శించి పోరాడిన భారతీయ నాల్గవసేనయొక్క ఆఫీసర్లను సైనికులను ఇంగ్లాండు రప్పించి బ్రిటిషుప్రజలు వారిపట్ల మెప్పును ప్రదర్శించుటకు అవకాశం కలుగజేయాలని కామన్సుసభలో గురువారంనా డొకశాఖకు తెలుపబడెను. ఆ విషయమై యుద్ధశాఖామంత్రితో ఆలోచించునట్లు ఇండియాకార్యదర్శి అమెరీగారు వాగ్దానంచేసిరి. యుద్ధచర్యల అవసరములబట్టి ఈ ఏర్పాటుయొక్క సాధ్యాసాధ్యములు ఆధారపడియుండగలవనికూడా వారు చెప్పిరి.

ఇండియాలో కాంగ్రెసు అభిమానులే గాక యిట్టి సైనికులుకూడా ఆ దేశంలో నున్నారనే సంగతిని అమెరికనులకు తెలుపటానికి యీ సైనికులలో కొందరిని అమెరికాకు పంపాలని సర్ ఆల్ఫ్రెడ్ వాట్సుగారు (కన్సర్వేటివు) సూచించిరి.

ప్రఖ్యాతసేనానులను పట్టుకొన్న భారతీయ నాల్గవసేన

ట్యూనీసియాలో జనరలు వాన్ ఆర్నిమును ఎరిట్రియాలో ఐయోస్టాప్రభువును పట్టుకొనగల్గినఖ్యాతి నాల్గవ భారతీయసేనకు అబ్బెనియు ప్రశస్త ఆర్యులని గర్వపడిన నాజీ ఫాసిస్టు సేనానులను "ఆర్యులు" కానట్టివారు పట్టుకొనుటవల్ల శత్రువులకు తగిన గర్వభంగం అయిందనియు ఈవినింగు స్టాండర్డుపత్రిక సంపాదకీయ వ్యాసంలో వ్రాసెను.

టంగ్టింగు సరస్సువద్ద యుద్ధము

హోపేరాష్ట్రములో టంగ్టింగు సరస్సుకు వాయవ్యాన బుధవారం మధ్యాహ్నం జపాను అధీనంలో ఉన్నచికియాంగు చిస్కాపై చైనాబాంబర్లు పోరాటవిమానాలు దాడిసాగించినవి.

లండను, మే 20:—

కువాన్ రాష్ట్రంలో టుంగ్‌టింగ్ సరస్సు ప్రాంతాన జపానుదాడిని చైనీయసేనలు స్థయిర్యంతో ఎదుర్కొన్నవి. అని చైనా ప్రకటన తెలుపుతోంది. పోరాటంలో చెప్పదగిన మార్పులులేవు. హునాన్ రంగంనుంచి వార్తలబట్టి చైనా సేనల వెనకభాగాన జపానువాళ్లు నిగటానికి ప్రయత్నించారని తెలుస్తోంది.

అమెరికా బొగ్గుగనుల పనివారల సమ్మె

మరికొన్ని గనులకు విస్తరించెను

జాన్సటౌను, మే 20:—

బొగ్గుగనుల పనివారల సమ్మెను తాత్కాలికముగా మానునట్లు పనివారల తరపున జాన్ యల్ లూయిగారు వాగ్దానం చేసియున్నప్పటికి యీప్రాంతంలో మరి 6 గనుల పనివారు సుమారు 3000 మంది పని మాని వేసిరి.

బొగ్గుగనుల పనివారి సమ్మె పెన్సిల్వేనియా నుండి ఓహియో కెంటకీలకు కూడా నేడు విస్తరించెను. మొత్తంమీద 6000 పనివారు పని మానియున్నారు. 14 గనులు మూయబడెను.

లండనుపై శత్రుదాడి హెచ్చరిక

లండను, మే 19:—

బుధవారంరాత్రి రెండుసార్లు లండనులో హెచ్చరికనాదాలుచేశారు. కొద్దిసేపయ్యాక భద్రనాదాలు చేశారు.

లండను, మే 20:—

గత రాత్రి ఇంగ్లండు ఆగ్నేయభాగాన శత్రువిమానాలు బాంబులు వేశాయి. కొద్ది ప్రజలకు గాయాలుతగిలాయి, కొద్దిమంది గాయపడ్డారు.

రష్యాకు రూజ్వెల్టు ప్రతినిధి రాక

స్టాలిను, మాల్టావులను సందర్శించిరి

లండను, మే 20:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్వెల్టుగారు పంపిన జోసెఫ్ డేవిస్ గారు రష్యాకు వచ్చిరి. రష్యాప్రధానియగు స్టాలినుగారిని విదేశాంగమంత్రియగు మాలటావుగారిని చూచిరి. ఈసంగతి రష్యనురేడియో వెల్లడించెను. కానీయా జ్వెల్టుగారు పంపిన రహస్యసందేశమును స్టాలినుగారికి అందజేసిరా అను విషయమునగూర్చి రష్యనురేడియో ఏమియు చెప్పలేదు.

స్టాలినుగ్రాడులో అక్షిసువారి ఘోరకార్యాలు

స్టాలిన్‌గ్రాడు యుద్ధమునుగురించి డేవిస్ గారు తమ అభిప్రాయము ఇట్లు వెలిబుచ్చిరి:—

"స్టాలినుగ్రాడులో శత్రువు చేసిన విధ్వంసము చాలా విపరీతమైనది. చరిత్రలో ఎన్నడును ఇంత ఘోరకార్యము జరిగియుండలేదు. ప్రతిమిత్రసైనికుడును స్టాలిన్‌గ్రాడునుసందర్శించితర్వాతనే యుద్ధరంగమునకు పోవలెనని నేను సలహాయిస్తాను. నాగరికతను నాశనముచేయుటకై పశుబల సమ్విధుడును పేరుకు మాత్రము మనిషియనిపించబడుచున్న యతడును అను హిట్లరు అనువ్యక్తి ఇట్టిఘోరకార్యమునకు దారితీసెను."

"చికాగాఫ్ రేవువద్ద గల సన్నని ప్రదేశములో బోనులో చిక్కినట్లు చిక్కుకొన్న శత్రుసేనను నాశనముచేయుటలో నిమగ్నమైయున్నాము. మా సేన అట్టూదీవిలో ముందుకు సాగుచున్నది. చాలాసప్లయిలను అయుధసామగ్రిని శత్రువుదగ్గరనుండి వశపరచుకొనగలిగెను. శత్రువు వదలిపోయిన 3 అంసరళముల ముఖరంధ్రముగల అనేక విమానవిధ్వంసక ఫిరంగులు దానికి బాగా అక్కరకు వచ్చుచున్నవి."

రెండు అమెరికను సేనల కలయికవల 18 వ తేది మధ్యాహ్నము హాల్ట్సుబేవదేశమునకు ఈశాన్యమునున్న కొండ స్వాధీనమయ్యెనని అమెరికను నౌకాదళశాఖవారి ప్రకటనలో కలదు. ఈ రెండు సేనల మధ్య అట్టూలో జపానువారికి గల ముఖ్యస్థావరములు చిక్కుకొన్నట్లు తెలుపుచున్న ఈ ప్రకటనలో గల విశేషములు:—

చికాగాఫ్ రేవు ప్రాముఖ్యము

"అట్టూదీవిలో దెప్పకొనదగిన నౌకాశ్రయము చికాగాఫ్. ఇచ్చట పోరుచున్న మా సేనకు పత్తాసిగా మా విమానములు ఈ నౌకాశ్రయముపైన బాంబులు వేసి వచ్చెను.

హాల్ట్సుసముద్ర తీరమున విమానములు బయలుదేరుటకు కూలమగు స్థలము మా ఆధీనమునకు వచ్చినది. మాసకర్ తీరమునుండి కొండ పద్దకువచ్చిన అమెరికను సేన శరణనుకనమగుండ వచ్చెను. ఈ కనుమదారిలో ప్రతిఘటించిన శత్రువు సర్వనాశనమయ్యెను."

జపాను విలేఖరి వర్ణన

హాల్ట్సు మానకర్ తీరములపై అమెరికను యుద్ధనావలు పరుపపెట్టి పేల్చిన ఫిరంగి గుండ్లకు ఆ దీవియావత్తు పెళ్లగిలునట్లుండెనని జపానువారి విలేఖరి తనవారికి పంపిన వృత్తాంతములోకలదు. యుద్ధనావల నుట్టడికన్న ఇంకను ముందు ప్రప్రథమమున అనగా అమెరికను సేనలు అట్టూలో అడుగుపెట్టకముందు అట్టూదీనిపైన ఏడెనిమిది గంటలు వర్షపాతమువలె బాంబులు పురిసెనని ఆవిలేఖరి తెలుపుచున్నాడు.

అమెరికా బొగ్గుగనుల పనివారల సమ్మె

మరికొన్ని గనులకు విస్తరించెను

జాన్సటౌను, మే 20:—

బొగ్గుగనుల పనివారల సమ్మెను తాత్కాలికముగా మానునట్లు పనివారల తరపున జాన్ యల్ లూయిగారు వాగ్దానం చేసియున్నప్పటికి యీప్రాంతంలో మరి 6 గనుల పనివారు సుమారు 3000 మంది పని మాని వేసిరి.

బొగ్గుగనుల పనివారి సమ్మె పెన్సిల్వేనియా నుండి ఓహియో కెంటకీలకు కూడా నేడు విస్తరించెను. మొత్తంమీద 6000 పనివారు పని మానియున్నారు. 14 గనులు మూయబడెను.

లండనుపై శత్రుదాడి హెచ్చరిక

లండను, మే 19:—

బుధవారంరాత్రి రెండుసార్లు లండనులో హెచ్చరికనాదాలుచేశారు. కొద్దిసేపయ్యాక భద్రనాదాలు చేశారు.

లండను, మే 20:—

గత రాత్రి ఇంగ్లండు ఆగ్నేయభాగాన శత్రువిమానాలు బాంబులు వేశాయి. కొద్ది ప్రజలకు గాయాలుతగిలాయి, కొద్దిమంది గాయపడ్డారు.

సెంట్రల్ అసెంబ్లీ బై-ఎలెక్షన్
పోలింగు 5-6-43.
కాంగ్రెస్ అభ్యర్థి
గద్దె రంగయ్యనాయుడు
గారికి దయచేసి మీ వోట్లను యివ్వండి.



WANTED

AGENTS THROUGHOUT India to sell our Ambika Ragi Malt. Particulars from Ambika Ragi Malt Co., "Vijaya Vilas", High Road, Chittoor.

శావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణము, బస్తీలోను ఏజంట్లు కావలెను. ఏజన్సీమరగులకు వ్రాసుకొనుడు.
The Federal (India) Cig Mfg. Co., (A.P.M) Lahore. F-2(2-85)

ప్రకటన

కృష్ణాజిల్లా బందరుకాపురస్తులును మా కంపెనీ నెం. 0707 రు పట్టాదారులునూ అగు పోచిరాజు కృష్ణారావుగారు, తమ కొసంగిన పట్టాను పొగాట్టుకొంటి మనియు, అందుల్ల మూప్లికేట్ పట్టాని యిప్పించవలసిన దనియు కోరియుండిరి. కాబట్టి, యీ రేటీ లగాయతు పదిహేను రోజులలోగా ఎవరున్నూ, ఏవిధమైన ఆక్షేపణలు తెల్పనియెడల మూప్లికేటుపట్టా జారీ చేయబడును. ఇట్లు,

బందరు 19-5-43 — ఘూర్జటి సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి. ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ లి॥

సేవ, రక్షణ, పటుత్వము

లలో

వెస్టరన్ ఇండియా లైఫ్

ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

సతారాను మించింది లేదు

1942 సంవత్సరంలో

పూర్తికాబడిన క్రొత్త వ్యాపారం రు 75,00,000 లకు మించింది

భీమా చేసుకుంటానికిగాని, ప్రాతినిధ్యం వహించి పనిచేయటానికిగాని

మీకు యీ ఒక్క కంపెనీయే లాభదాయకమైనది.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్తు బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, పైలాపూరు, త్యాగరాయ నగరు, పురసువాకం.

దక్షిణ యిండియాలోను బొంబాయిలోను అన్ని ముఖ్యమైనచోట్లను బ్రాంచీలు బజ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొంది నమోదుచేయబడి యిస్యూ చేయబడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(26-3-43) రు. 27,41,390
రిజర్వు ఫండు
(26-3-43) రు. 29,46,915
మొత్తం రాబడులు రు. 7 కోట్లకు పైగా

అన్ని విధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

వివరములకు బ్యాంకు తాలూకు యే ఆఫీసుకైనను వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలనుకుంటూలం పుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి 6 తులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా జులు, ఒకజత చెవిపోగులు, క్రొత్తమోడ్రను ఉంగరాలు రెండు బాంబాయిలుగా తయారుచేయబడును. ఉచితం. [illegible] A(2-85).

THE ALLIED TRADERS,
(A. P.) P. B. 201, Lahore.

HEWLETT'S

హ్యూలెట్స్ మిక్చర్
ఎల్లప్పుడు
అజీర్ణము
కడుపులోని
వ్యాధులకు
ఏనయస్సునవైనను
సిరపాయకరమైనది.

70 సంవత్సరములపైగా పేరొందినది
కొనుట లభించవద్దనూ, బజార్లలో నకలొరికును.
K 23

గంటలపంచాంగం

స్వభాను నం॥ వైశాఖ బ॥ తృతీయ
1943 సం॥ మే 22 శనివారం

శ॥ తృ రా 10-19 మూల రా 9-49 వర్జ్యం
తె 6-45 ల 8-15 కు.

బ॥ చవితి మే 23 ఆదివారం

ఆ॥ చ రా 7-57 పూసా రా 8-15 వర్జ్యం
తె 6-47 ల 8-17 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ వైశాఖ బ॥ ద్వితీయ
శుక్రవారము

రాయలసీమలో క్షామం

రాయలసీమయందు కొన్ని ప్రాంతములలో చెలరేగుచున్న క్షామపరిస్థితులు రానురాను మరింత తీవ్రరూపమును దాల్చుచున్నవి. ఈ విషయమునుగురించి ఆంధ్ర మహాసభా స్థాయిసంఘమువారిచే నియమింపబడిన ఉపసంఘసభ్యులగు శ్రీ రామరాజగోపాలరెడ్డిగారు తెలిపిన వివరములు మొన్నటి పత్రికయందు ప్రకటింపబడెను. వారి లెక్కల ప్రకారము బళ్లారి జిల్లాయందు $1\frac{1}{2}$ లక్షలును, అనంతపురముజిల్లాలో 2 లక్షలును కర్నూలుజిల్లాయందు $1\frac{1}{2}$ లక్షలును ప్రభుత్వమువారి కరవు పనులపై నాధారపడి బ్రతుకుచున్నారు. గత మాసారంభమున కంటె వీరి సంఖ్య నూటికి 25 వంతులకు పైగా హెచ్చినది. వీరుగాక ఇంకను వేలకొలది ప్రజలు పనికొరకు కరవు పనులకు వచ్చుచుండి రనియు, కాంగ్రెస్ అధికారులు, వారికి పని నిరాకరించుటచే హతాశులై వెడలిపోవుచున్నారని గూడ తెలియుచున్నది. ఈ కరవు పనులయందు దొసగు కూలి, మనిషిని "బొందిలో ప్రాణములుండు కొనునటు లొనర్చుటకు' మాత్రము సరిపోవును. అది గూడ లభింపక వెడలిపోవలసి వచ్చుచున్న ఈ వేలకొలది ప్రజలగతి ఏమి కావలెనో అధికారులాలోచించిరా! క్షామముచే ప్రజలు మరణింపకుండ నివారుటకు తమ బాధ్యతయని అధికారవర్గము వారంగీకరించి యుండిరి. గనుక క్షామపీడితులందరకు తగు ఆశ్రయ మొసగుట మరి ప్రభుత్వమువారి విధిగాదా! ప్రస్తుతము బళ్లారిజిల్లాలో 20, అనంతపురం 11, కర్నూలులో 3 మాత్రమే కరవుపనులు గలవు ఇవి చాలవని దెలిసినపుడు, మరి కొన్నిపనుల ప్రారంభించుటకు ప్రభుత్వమువారేల అలసింపవలెను?

అధికారులీ కరవుపనులలో పనివారికి కూలి డబ్బులను సగభాగరూపమున గాక, ధాన్యరూపమున నొసగుచుండుట సంతసదాయకము. ఆహారధాన్యములు లేక అల్లాడుచున్న ఈ రోజులలో, క్షామపీడితుల కిది యెంతయో గొప్ప సహాయము. కాని, ఈ కరవు పనులయందితర ఏర్పాటులు ఇంకను చాల అసంతృప్తికరముగనే యున్నవి. పనులుచేయు ప్రదేశములలో కూలీలకు త్రాగుటకు మంచి నీటి సౌకర్యములు లేక చాల చిక్కుపడుచున్నారు. దీనివలన కూలీల ఆరోగ్యముచెడి, వ్యాధులకు సులభముగ గురి గావలసి వచ్చును. ఇదిగాక, ఏనిచేయు కూలీలతాలూకు సుమారు 10 వేల మంది శిశువులు గూడ, కరవు పనులవద్ద నుండిరి. వారికి పాలు మొదలగు ఆహారసౌకర్యములకు ఏర్పాటు లొనర్చుట అధికారుల ధర్మము. కాని యింతవరకును అట్టి సౌకర్యము లేర్పరుపబడినటులు గనుపించదు.

ప్రస్తుతము అన్నిటికంటెను గూడ బట్టలవిషయం చాల కష్టముగ నున్నదని శ్రీరెడ్డిగారు తెలుపుచున్నారు. బట్టలధర లెటులు విపరీతముగ పెరిగిపోవుచున్నవో ప్రభుత్వమువారికి తెలియనిదిగాదు. ఇదివరకు గజము నాల్గు అణాలకు లభించెడిబట్ట ఇపుడు రు 1-4-0 కైనను లభించుటలేదు. ఆహార మెంతముఖ్యమో బట్టగూడ అంతముఖ్యము. కరవు పనులయందు పనిచేయుచున్న పేదకుటుంబములు, తమకు కావలసిన బట్టలను ఈ ధరలకు కొనగల్గుట అసంభవము. కనుక, క్షామ నిబంధనలయందెటు లున్నను గూడ, వీరి కనీసపు ఆవశ్యకతలకు సరిపోవునటు లైనను బట్టలను అధికారులే సప్లయిచేయవలెను. అది సాధ్యము గానపుడు "స్టాండర్డు గుడ్డ నచ్చినతోడనే ముందుగ క్షామప్రాంతములకు సప్లయిచేసి, మిగిలిన దానినే ఇతర ప్రాంతములకు పంపవలెన"ని శ్రీ రెడ్డిగారు గావించిన సూచననుసరించుటకు అధికారుల కాక్షేపణ యుండరాదు.

రాయలసీమలో కరవు పనులలో కేవలము రోడ్లువేయించుట, కంకర కొట్టించుట మొదలగు పనులను మాత్రమే ఏర్పరుచుట సరిగాదనియు, ఇంతకంటె, నీటిపారుదల నిర్మాణములకు క్షామజనము నుపయోగించు టెక్కువ లాభకరమనియు మే మిదివరకు పెక్కుసారులు సూచించి యుంటిమి. రోడ్లనిర్మాణము, రవాణాసౌకర్యములకు మంచిదే. కాని స్థానికముగ మంచిపంటలు పరిశ్రమ లున్నపుడు గదా ఈ రవాణాసౌకర్యముల నుపయోగించుకొనగల్గుట. అంతియగాక, కరవురోజులలో పగులగొట్టించిన రాళ్లు వత్సరముల తరబడి ఉపయోగింపబడకుండ పడియున్న నిదర్శనములు గూడ లేకపోలేదు. రోడ్లనిర్మాణము, నిజముగ క్షామనివారణ కేమియు నుపయోగపడదు. దీనికిబదు లీ కూలిజనమును ఏకాలువను త్రవ్వించుటకో, చెరువును మరమ్మతుచేయించుటకో ఉపయోగించినయెడల వానిక్రింద వ్యవసాయమభివృద్ధియై, క్షేమమంతయు సస్యశ్యామలమై పంటలతో తులతూగుచుండును. ఇక క్షామములు సంభవించుటకే అవకాశముండదు. క్షామనివారణ విచారణ సంఘమువారీ విషయమును గుర్తించియే కరవు పనులయందు పరిశ్రమలకు, నీటిపారుదల సౌకర్యములను అభివృద్ధిపరచుటకు ప్రయత్నింపవలెనని సిఫార్సుచేసియుండిరి. అయినను అధికారవర్గమునకు మాత్ర మీ "కొంతరాళ్లపగులగొట్టించు పనుల" పై వ్యామోహ మింకను తగ్గకుండుట శోచనీయము.

ఫిలిప్సుగారి వాషింగుటను ప్రయాణం

బోస్టను, మే 20:—

ఇండియాకు ప్రెసిడెంటు రూజువెల్టు వారి ప్రతినిధిగా పంపబడిన విలియం ఫిలిప్సుగారు అమెరికాలో తమ స్వగ్రామమగు బోస్టనుండి వాషింగుటను ప్రయాణమైరి. వాషింగుటను నగరంలో వీరు 2 దినములు ఉంటారు. రూజువెల్టుగారితో ఫిలిప్సుగారు సంభాషించుట కిది రెండవ పర్యాయము. రూజువెల్టుగారితో మాట్లాడిన పిమ్మట తిరిగి బోస్టనుకు సమీపంలో ఉన్న తమ ఎస్టేటుకు చేరెదరు.

వాషింగుటను, మే 20:—

నేను ఫిలిప్సుగారు వాషింగుటను నగరం చేరితి.

లూగాలెటా ద్వీప ఆక్రమణ

ఉత్తరఆఫ్రికా నీసియావద్ద ముఖ్యమైన దీవి

సిసిలీపై గొప్పవిమానయుద్ధం

లండను, మే 19:—

ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచికార్యాలయ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

మే 18 వ తేదీని ఫ్రెంచి నావికాదళములు లాగెలెటాదీవిని ఆక్రమించుకొనెను. ఈ దీవి కేప్ బెలెకోపు 25 మైళ్లదూరములో వాయవ్యమున నున్నది.

సిసిలీ సార్డీనీయాలపై తీవ్రదాడులు

లండను, మే 20:—

ఉత్తరాఫ్రికా మిత్రకార్యాలయ ప్రకటన యిట్లు తెలిపెను. మిత్రవిమానాలు నిన్నటిరోజున సిసిలీ సార్డీనియాలలోగల శత్రువిమానాశ్రయములపై కడు దారుణముగా దెబ్బతీసెను. సిసిలీలో మిలోవిమానాశ్రయము గాలిలోట విమానాలచే బాంబు చేయబడెను. అక్కడ బాంబుల ప్రేలుడువల్లను మంటలవల్లను చాలా నష్టంకలిగెను. శత్రువిమానాలు తీవ్రముగా పోరునొసగెను. 10 శత్రువిమానాలు కూల్చబడెను.

మధ్యరకం బాంబర్లు పోరాట విమానాల సహాయ్యంతో వెళ్లి సార్డీనియాలో నాలుగు విమానాశ్రయములపైదాడిసలిపెను. విమానాశ్రయ భవనాలకు విమానాలకు బాంబుదెబ్బలు తగిలెను. ఈ దాడులనుమళ్లీ శత్రువిమానాలు ప్రతిఘటించగా 18 శత్రువిమానాలను మన విమానాలుకూల్చెను. ఒక శత్రు టార్పెడో బాంబరు విమానం కూడా నాశ మొనర్చబడెను. మన విమానాలు నాలుగు తప్పిపోయెను.

వెంపెల్లారియాపై దాడి

నిన్నటిరోజున మన విమానాలు పెంపెల్లారియా, రేవు, విమానాశ్రయములపై దెబ్బతీసెను. డాకులలో లక్ష్యాలకు సూటిగా బాంబుదెబ్బలు తగిలెను. రెండు చిన్న నావలకు కూడా దెబ్బలు తగిలెను. క్రిందయుండిన విమానాల సమూహము మధ్య బాంబులు ప్రేలుట కన్పించెను.

ట్రపానీరేవులో శత్రు నావలపై గాలికోటవిమానాలు దాడి గావించెను. అపుడు 6 శత్రు విమానాలు కూల్చబడెను. మే 17, 18 రాత్రి 4 శత్రు విమానాలు ధ్వంసము గావింపబడెను. ఈ పనులకు వెళ్లిన మన విమానాలలో 7 విమానాలు తిరిగిరాలేదు.

2 లక్షల పౌనుల బాంబులు వేయబడెను

ఆల్జియర్సు, మే 20:—

నిన్న పెంటెల్లారియాపై 2 లక్షల పౌనుల బాంబులు వేయబడెనని అమెరికను రేడియో ప్రసారకుడు యీవార్త మధ్యాహ్నం చెప్పెను.

రోము ప్రకటన

ఇటాలియనుప్రకటన యిట్లు తెలిపెను శత్రువిమానాలు బాంబులతోను మర ఫిరంగులతోను కాలబ్రియాలో అనేక స్థలాలపై దెబ్బతీసెను. ఎంపెడాకల్, ట్రోపాన్సు, పెంటెల్లారియా దీవిని ఆ విమానాలు బాంబుచేసెను.

ఇటాలియనులకు హెచ్చరిక

జర్మనీ చేతులలో ఇటలీ కీలుబొమ్మరాలై నుండునంతవరకు మిత్రవిమానాలు ఇటలీ మొత్తమును అతి తీవ్రముగా దాడిసలిపి సర్వనాశనం చేయునని ఇటలీప్రజలను హెచ్చరిస్తూ కరపత్రములను ఆర్. ఏ. యఫ్. విమానాలు పడవేసెనని రోము రేడియో బుధవారం రాత్రి తెలిపెను.

ట్యూనీసియాలో 267000 ఖైదీలు

వాషింగుటను, మే 20:—

ట్యూనీసియాలో పట్టుబడిన ఖైదీల నికర మొత్తం 267000 అని అమెరికా యుద్ధ కార్యదర్శి స్టిమ్సన్‌గారు ప్రకటించిరి. వెనుకటి అంచనాకంటె యిరవల అందిన లెక్కలను బట్టి మిత్రసేనలచేతుల్లో చిక్కినటాంకులు ఫిరంగులు విమానాలు యితర యుద్ధసామగ్రి అతి ఎక్కువనికూడా వారు తెలిపిరి.

ట్యూనీసియా యుద్ధం కడపటిఘట్టములోనే 224000 ఖైదీలు దొరికినట్లు వారు తెలిపిరి.

మిత్రవిమానాలు రూరు ఆనకట్టు ప్రాంతములపై నాడిగావించినందువల్ల జర్మనులో యుద్ధసామగ్రి ఉత్పత్తికి విశేషముగా అవాంతరము కలిగియుండునని స్టిమ్సన్ గారు నుడివిరి.

విమానాలే విజయానికి కారణభూతమైనవి

లండను, మే 20:—

బ్రిటిషు విమానశాఖ వారిట్లు ప్రకటించిరి:—విమానబలంలో ఆధిక్యత ఉంటేనే శత్రువును జయించగల మని ట్యునీసియా యుద్ధములో అనుభవరీత్యా విదితమైనది. కేవలం అత్యధిక విమానములను ఉపయోగించుటవల్లనే మనసేనలు ముందుకు చొచ్చుకొనిపోయి శత్రువర్గశ్రేణి ఛేదింపగల్గెను.

రష్యాయుద్ధం:

వేసవికాల యుద్ధపు స్థితిగతులు

నవరాసిస్కువద్ద 500 శత్రువిమానముల నష్టం

మాస్కో, మే 20:—

"రష్యాయా మధ్యభాగమున మాస్కో రంగ దక్షిణప్రాంతమున ఓరెలు కుర్స్కు ప్రదేశములలో సోవియటుసేనల ఆయుధ సామగ్రుల కేంద్రీకరణము పూర్తియైనది. వేసవి మొదలై వాతావరణ మనుకూలంగా నున్నది. కనుక సోవియటుసేన లేగోజనైనను ఇచ్చటినుండి యుద్ధము మొదలు పెట్టుటకు వీలుకలదు." అని జర్మనులేడియో నిన్నరాత్రి తెలిపెను.

కాకసస్ రంగం

దక్షిణరష్యాలో కాకసస్‌రంగమున నవరాసిస్కువద్ద జరిగిన విమానపోరాటములలో ఇంతవరకు బరువండల శత్రువిమానములు నాశనమైనట్లు లెక్కతేలినది.

నవరాసిస్కు ద్వితీయ రక్షణశ్రేణివద్ద యుద్ధము

క్యూబాన్ ప్రదేశమున నవరాసిస్కు రేవుపట్టణమునకు యెక్కడ వెనుపలి రక్షణలను మొదట ఛేదించిన సోవియటుసేనలు ముందుకు వచ్చి రెండవ రక్షణశ్రేణివద్ద పోరుచున్నవి. ఫిరంగులను విరివిగా ఉపయోగించుచున్నవి. సోవియటు విమానసమూహ మాసేనకు అత్యంత సహాయకారిగా నున్నది. సోవియటు సైనిక బలమెంత ఉన్నదో తెలిసికొనవచ్చుటకు శత్రువు పంపిన గస్తీదళములును, శత్రువు సేనను పంపి జరిపిన తిరుగు దాడులును సమానముగా నిరుపయోగమయ్యెను. ఎండలు హెచ్చుచు రాత్రికాలము క్రమముగా తక్కువగుచున్న ఈ చోట, 24 గంటలలో 18 గంటలు విమానసంరంభము విడువకుండ నుండుటలో ఆశ్చర్యము లేదు. ఇచ్చటికి కొన్ని క్రొత్తజర్మనువిమానములు వచ్చుటవల్ల జర్మనువిమానముల సంరంభము హెచ్చినప్పటికి, సగటున అవి రోజుకు ముప్పై వలదై చొప్పున కూలుచున్నవి. సోవియటుసేన తన పరిస్థితిని ఇచ్చటకొద్దిగా అభివృద్ధిపరచుకొనెనని రెడ్‌స్టార్ అను సోవియటుపత్రిక వ్రాసెను.

జర్మనులు తమకు చేతనైన యుద్ధతంత్రములన్నిటిని అవలంబించి, ఒకచోట రెండు వేలసేనతో రెండు చోట్ల సోవియటుసేనలో సందుచేసికొనజూచిరి, కాని చేతకాలేదు.

మాస్కో, మే 20:—

క్రొనవరాసిస్కుకు ఈశాన్యమున నాలుగు శత్రు కాలబ్ల రెజిమెంట్లు తిరుగుదాడి గావించి గొప్పనష్టమునకు గురియైన సంగతిని సోవియటు ప్రకటన ప్రాముఖ్యముగా చెప్పుచున్నది.

టామాన్ ప్రదేశమున జర్మనుసేన

క్యూబాన్ నదిలో 14 జర్మనుబోట్లు మునిగెను. క్యూబాన్ ప్రదేశములో నవరాసిస్కుకు ఇంకను ఉత్తరమున టామాన్ ద్వీపకల్పమున పెద్ద జర్మనుసేన ఉన్నది. కాని ఈ చలికాలమంతయు ఇక్కడ తిడిబోట ఉండుటవల్ల ఈసేనలో చాలామందికి జబ్బులు చేసినవి. అదికాక క్రిమియానుండి సప్లయిలు వచ్చినకాని దీనికి గతిలేదు. టామాను లోయలో దొంగదెబ్బ తగుయుద్ధము చేయు సోవియటు గొరిల్లా దళముల సంరంభము మొదలుగా నున్నది.

నవరాసిస్కుకును టామానుకును మధ్య అనపాపద్వద ఆరుజర్మనుబోట్లు నుంచబడెను. ఇక్కడ తమ స్వాధీనమునందున్న కోస్తా పాడుపడ రష్యనులు బలమైన ఫిరంగి పంక్తుల నుంచిరి.

యూక్రేను రంగం

దక్షిణరష్యాలో కాకసస్‌కు ఉత్తరమున యూక్రేనురంగమున డానెజ్జుతీర సమీపమున సోవియటుసేనలు ఇజియమువద్ద శత్రువుపై దెబ్బకొట్టి అతనిని ఒక కొండనుండి తరలించెను.

రాస్టావుసు పడమర ఫిరంగిగుండ్ల ప్రయోగమువల్ల శత్రువుసు సంబంధించిన మందుగుండ్ల నిలువ ప్రేలిపోయెను.

లెనిన్గ్రాడు రంగం

ఉత్తర రష్యాలో లెనిన్గ్రాడు రంగమున జరిగిన కొలది పోరాటంలో 147 మంది శత్రుసైనికులు మరణించిరి. 8 శత్రువిమానములు కూలినవి.

హిట్లరు విఫలుడగునని స్మట్సు అభిప్రాయం

జోహాంస్‌బర్గు, మే 19:—

గ్రీసు రాకుమార్తెలను ఫ్రెడెరికా లూసీ గౌరవార్థమున్నూ కాబోవేను గౌరవార్థమున్నూ జరిగిన విందుసమావేశంలో స్మట్సు నేనాని యిట్లు చెప్పెను:-

రష్యాను జయించవలెనని రెండుసార్లు హిట్లరు ప్రయత్నించి విఫలుడైనాడు. ఈ పర్యాయముకూడా విఫలు డగును. యుద్ధ విజయం మనదే. అందుకు సందేహంలేదు.

బర్మా స్థావరాలపై 120 టన్నుల బాంబులు

విమానదాడుల తీవ్రత

న్యూఢిల్లీ, మే, 20.—

బర్మాలో అరకాన్ రంగంలో గస్తీసైనికదళముల మధ్య పోరాటమేకాని పెద్ద యుద్ధమేమియు లేదని మిత్రమండలి ప్రకటన తెలుపుచున్నది. ఆ ప్రకటనలోని విశేషములు:-

"బర్మాలో శత్రుస్థావరములపై మిత్రవిమానములు 125 టన్నుల బాంబులువేసెను. ఇంతవరకు ఒక్కరోజులో బర్మాలో ఇన్ని బాంబు లేవాడును వేసియుండలేదు.

చౌక్‌యాంగ్యాయాల మధ్యగల లాన్యా కర్మాగారములలో వివిధ భాగములపైన లెక్క ప్రకారము బాంబులు వేసినప్పుడు పొగలమొత్తములు మంటల మొత్తములు బయలుపడలేదు. ఘూకుకు 5 మైళ్ళ ఈశాన్యమున గల సింగూలోను కర్మాగారములు పాడైనవి. మాగ్వేలో శత్రుసైనిక ప్రాముఖ్యముగల చోట్లమీద 50 టన్నుల బాంబులుపడి 80 మైళ్ల దూరమువరకు మంటలు కనుపించినవి. ఇచ్చట రెండవసారికూడ దాడిజరిగెను. రెండవసారి దాడిలో మంటలు 2 మైళ్ల ఎత్తునకు లేచెను.

తాయోత్మే ప్యాయేలలో పెట్రోలు నిలువలు ధ్వంసమైనవి.

ఒక్క మిత్రవిమానమైనను దెబ్బతినకుండ తిరిగివచ్చెను. టంగూప్ మరల దాడికి గురియైనది.

కలాడాన్‌లో యలోక్యాక్తా పైనను మియిత్తాలోయలో కంగామీదను జరిగిన విమానదాడి ఫలప్రదమైనదని చెప్పవచ్చును."

1944 సం॥ అమెరికా సైనికవ్యయం

7,000 కోట్ల డాలర్లు

న్యూయార్కు, మే 20:—

1944 సం॥ సైనిక వ్యయానికి అమెరికా ప్రభుత్వం 7 వేలకోట్ల డాలరులను శాంక్షను చేయవలసి యున్నదని అమెరికా ప్రెసిడెంటు రూజువెల్టు కోరుచున్నాడు.

విమానముల నిర్మాణార్థం అంచనా లెక్కలు 6 వేల కోట్ల డాలర్లు హెచ్చింపబడెను.

1944 సం॥లో అమెరికాలో ఉత్పత్తి చేయబడే విమానాల సంఖ్య ప్రపంచంలోని అన్ని రాజ్యాలలోను కలిపి ఉత్పత్తి చేయబడే విమానాల సంఖ్యకంటె హెచ్చుగా నుండును.

1944 సం॥ సైనిక వ్యయం:—
71,89,84,99,700 డాలర్లు. ఇందులో సైనిక సిబ్బందీఖర్చుకు 59,42,55,86,500 డాలర్లు ఖర్చు అగును.

ఇంత పెద్ద సైనికవ్యయమును ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ కనివిని ఎరుంగమని రూజువెల్టుగారి కార్యదర్శి యల్లీ గారు చెప్పిరి.

మిస్సూరీనది వరదలు

న్యూయార్కు, మే 20:—

అమెరికాలో మిస్సూరీ మిస్సిసిపీనది పొంగి వరదలు వచ్చినవి. నదికట్టలు సెయింటులూయీ మొదలు గిరాండూ అగ్రం వరకు 120 మైళ్ల పొడుగున తెగిపోవునట్లుగా ఉన్నది. అచట ఇసుక బస్తాలను వేయుటకు 5 వేల సైనికుల పటాలము పంపబడెను.

ఇల్లినాయినదికి కూడా వరదలువచ్చినవి. 30 వేల ప్రజలు ఇండ్లు వాకిండ్లు విడిచిపెట్టి పారిపోయిరి.

పంటలు అస్తులు పాడగుటవల్ల 8 కోట్ల డాలరుల నష్టము కలిగెను. కన్సాసునగర 5 వేలమంది పనివాండ్లు గనులలో పని ఆగిపోయి నిర్వ్యాపారంగా ఉన్నారు. ఇండియానాలో వరదలలో చిక్కుబడియున్న కుటుంబాలవారిని రక్షించుటకు విమానాలు ఉపయోగింపబడుచున్నవి. మంగళవారం నాటికి మిస్సిసిపీలో నీరు అత్యధికమైన మట్టమునకు రాగలదనుకొనుచున్నారు.

చైనావారిని అమెరికాకు వలస రానీయవలెను

వాషింగుటను, మే 20:—

అమెరికాకు చైనావారిని వలస రానీయకూడదనే నిషేధ శాసనమును యీ యుద్ధకాలావసరములనుబట్టి రద్దు చేయవలెనని మిస్ పరల్ బక్కు వలస వ్యవహారకమిటీయెదుట వాదించెను. పాలీనా 107 మంది వరకు చైనావారిని అమెరికాలోనికి పంపివచ్చునని పలహానుసూర్చి యీ కమిటీ ఆలోచించుచున్నది.

జలాంతర్గాముల ఉపద్రవం చాలతగ్గిపోయెను

లండను, మే 20:—

ఇటీవల శత్రుజలాంతర్గాములు మిత్రనౌకలను ముంచిన సంఖ్య అత్యంత స్వల్పముగా నున్నట్లు వార్తలు వెలువడుచున్నది. మన నావలకు విమానాలరక్షణ యుండుటవల్లనే ముంపులసంఖ్య తక్కువగానున్నది.

దక్షిణఆఫ్రికా భారతసమస్య

విచారణ సంఘము పేర్లు త్వరలో ప్రకటింపబడును

డర్బన్, మే 20:—

నేటాలులో భారతీయుల గృహ ఆరోగ్య, విద్యాసౌకర్యములకు విచారించుటకై ఒక న్యాయవిచారణ సంఘము నేర్పరుపనున్నది. ఆఫ్రికా ప్రభుత్వమువారు నిశ్చయించియుండిరి. ఈ సంఘమువందలి సభ్యుల పేర్లను, ఈ సంఘము విచారింపవలసిన విషయములను త్వరలో తాను ప్రకటింపదలచుచున్నట్లు జోహాంగమంత్రి లాటెస్సుగారు చెప్పిరి. భారతీయులకు సంబంధించిన సమస్యల నన్నిటిని విచారింపవలెనని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేస్ రిలేషన్స్' సంఘమువారిని కోరియుండిరి. ఈ సంఘమువారు డర్బనులో సమావేశమై న్యాయవిచారణసంఘము విచారింపదగిన విషయమును, భారతీయుల ప్రతిపత్తికి సంబంధించిన యితర విషయములను నిర్ణయించిరి.

పోర్టుఎడ్వర్డును విభజన

కేప్‌టౌను, మే 20:—

నేటాలునందలి పోర్టుఎడ్వర్డును మేయరు పురపాలక సంఘములకును భారతదేశస్థులకును జరిగిన ఒడంబడికమూలకముగా పట్టణమును కేవలము ఐరోపీయుప్రాంతము అందరికి ఉపయోగపడు ప్రాంతము అను రెండు ప్రాంతములుగా విభజించుటకు నిశ్చయింపబడినది. ఐరోపీయులకు ప్రత్యేకింపబడిన ప్రాంతములో భారతీయు లెవ్వరు నివేశనములు కొనరాదనియు, ఈ ప్రాంతమునందు ఆస్తులుకల భారతీయులు ఐరోపీయులకు తప్ప అన్యులకు నివేశనములు అమ్మరాదనియు ఒడంబడికలో స్పష్టము చేయబడినది. అని నేటాలు మెర్క్యురీపత్రిక వ్రాయుచున్నది.

అందరు నివసింపదగిన ప్రాంతములో చక్కని గృహములు నిర్మించుట కనువగు భూమి చాల కలదు. ఈ పట్టణ జనాభా 2004, అన్ని జాతులవారు ఈ పట్టణములో కలరు. వీరిలో ఐరోపీయుల సంఖ్య 974. ఈ పట్టణము డర్బనుకు 79 మైళ్లు దక్షిణమున నున్నది.

భారతీయులకు 600 నివేశనముల అమ్మకము

డర్బను, మే 20:—

నదీతీరమున భారతీయులకు 600 నివేశస్థలములమ్మ సూచనకు వేదాంగమంత్రి లాటెస్సు అనుమతిలభించుననితలపబడుచున్నది. ఈ నివేశనములను నియమనిషేధము లేమియు లేకుండ బహిరంగ వేలములో అమ్మవలెనని సలహా నొసంగుటకు డర్బనుసిటీ కౌన్సిలు 'వర్క్సు కమిటీ' వారు నిశ్చయించిరి. ఈ నివేశస్థలములు చాల ప్రశస్తమైనవనియు, భారతీయులకు తగిన సౌకర్యములు చేయుటకు నగర పురపాలకసంఘమువా రెంత వాంఛించుచున్నారో యిందువల్ల తెలియనగుననియు వర్క్సు కమిటీ సభ్యుడొకడు చెప్పెను. ఉంగనీనిది ఉత్తర తట ప్రాంతము భారతీయులుండు ప్రాంతము.

భారతదేశము-బ్రిటనుబాధ్యత

బ్రిటిష్ కాన్సర్వేటివుపార్టీ తీర్మానం

లండను, మే 20:—

నేడు కాన్సర్వేటివ్ పార్టీసభలో కాప్టెన్ గాడ్‌ఫ్రే నికల్సన్‌గారు ఈ క్రింది తీర్మానమును ప్రతిపాదించిరి:—

"భారతదేశమునెడల బ్రిటిషు ప్రభుత్వమువారు నిర్వహింపవలసిన రెండు బాధ్యతలకును సంపూర్ణముగా తోడ్పడ ఈసభవారు వాగ్దానము గావించుచున్నారు. ఈ బాధ్యతలేవనగా, (1) భారతీయులు స్వయముగా తయారుచేసుకొను రాజ్యాంగవిధానమునుక్రింద భారతదేశము సాధ్యమైనంత త్వరలో బ్రిటిషుకామన్ వెల్తులో స్వతంత్ర సమాన భాగస్వామ్యము పొందుటయే తమ ఉద్దేశ్యమని బ్రిటను ప్రకటించిన విధానమును సఫలపరుచుట (2) లా-ఆర్డరుపై నాధారపడు స్వేచ్ఛాజీవనమునకు భంగము కలుగకుండ చేయుట. ఇట్టి స్వేచ్ఛాజీవనము పైననే భారతదేశ ప్రజల క్షేమలాభములు ఆధారపడియుండును; అందరు కలిసి చేయుచున్న ఈ పోరాటములో భారతదేశము తోడ్పడగలదును."

మరియు అనేక యుద్ధరంగములలో భారతసైనికులు చూపిన వైర్యసాహసములను ఈ సభవారు అత్యంతము ప్రశంసించుచున్నారు. తీర్మాన మామోదింపబడెను.

నైరృతి పసిఫిక్‌లో జపానకు విమానబలం

వాషింగ్టన్, మే 20:—

నైరృతి పసిఫిక్‌లో జపానకు రెట్టింపు విమానబలం ఉన్నదని యూనైటెడ్ విమానయానాధిపతి కల్నల్ ఫ్రెడరిక్ స్మిత్‌గారు చెప్పారు. గతి విమానసాహసాలు న్యూబ్రిటనులో జపాను బలం ఇనుమడించినదని గూడా చెప్పారు.

ఇప్పుడు 6-వ వారం
ప్రదర్శింపబడుచున్నది
వెల్లింగ్ టన్ లో
కాలానుసరణీయమయిన చిత్రం.
శ్రీ రేణుకావారి
భాగ్యలక్ష్మి
ప్రతిరోజు 2 ఆటలు: సా॥ 6-15; 9-45.
శుక్ర, శని, ఆదివారాలలో మధ్యాహ్నం గం. 2-30 లకు మ్యాటినీ.
సౌత్ యిండియా పిక్చర్సువారి రిలీజు.

22 వ వారము
22-5-43 శనివారం నుంచి
కాంచనమాల, పుష్పవల్లి
నటించిన
జెమినీవారి
బాలనాగమ్మ
క్రౌన్ టాకీస్
మద్రాసు.

భారతదేశంలోని 7,00,000 గ్రామాలలో నివసించు జానపదుల ప్రత్యక్ష జీవితము, అసమానమైన సంగీత సమ్మేళనముతో అపూర్వమగు కథాసరళి.
21-5-43 శుక్రవారంనుంచి
సాగర్ లో
శుక్ర, శని, ఆదివారం 3 ఆటలు.
మిగతా రోజులలో 2 ఆటలు.
ప్రకాశ్‌వారి సంగీతమయ
సాంఘిక చిత్రం
చురియాన్
(గాజుల సందేశము)
నటీనటులు:
మాయాబెనర్జీ, ప్రేంఅదిబ్,
జీవన్, శకీర్.
స్తంభీకృతుల జేయు సంగీతము - కంకణ నినాదమాధుర్యము - భారతీయ స్త్రీల యొక్క జీవితము - 24 గంటలు వారి యోగక్షేమములనే చూచుచు ఏకమత్యమనే సందేశాన్ని పాటించు చిత్రరాజము.



కుష్ఠు, బొల్లి వగైరా
మేహమున్నలు, కెగ, మాయిబ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, మా॥ గో॥ జిల్లా.

కీ॥ శే॥ వేలూరి సత్యనారాయణగారు

శ్రీ దిగవల్లి వెంకటశివరావుగారి ప్రశంస

శ్రీ దిగవల్లి వెంకటశివరావుగారు రిట్లు వ్రాయుచున్నారు:—

సుప్రసిద్ధ గ్రంథకర్త, దేశభక్తుడు, శ్రీ వేలూరి సత్యనారాయణగారు కొంతకాలమునుంచి జబ్బుగావుండి సుభానుసంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశి శనివారం (15-5-43) రాత్రి 10 గంటలకు బెజవాడ ఎర్రగడ్డలోని ఆరోగ్యాశ్రమంలో తమ భౌతికదేహాన్ని చాలించారు. వని పోయేనాటికి వీరికి 45 సంవత్సరాలుంటాయి.

విద్యార్థిదశ

సత్యనారాయణగారు పశ్చిమగోదావరిజిల్లా భీమవరంకాపురస్థులు. విజయనగరంరాజాగారి కళాశాలలో దేశచరిత్రను అభిమాన విద్యగా చదివి బి. ఏ. పట్టమునందు ఎం. ఏ. పరీక్షకు చదవదలిచి గాంధీ మహాత్ముని ఆదేశానుసారము చదువు విరమించి శ్రీ ముప్పిల లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్య, అడిబి బాపిరాజుగార్లతో కలిసి కాంగ్రెసుప్రచారము చేసి 1921 సం॥ సహాయనిరాకరణంలో 1 సం॥ కారాశాలగా శిక్ష ననుభవించారు. అప్పటికి ఏ. బీ. కాసులులేవు. సామాన్యఖైదీలతోపాటు వీరిచేత నూనెగానుగ లాగించారు. ఆనాటి కారాశాల అనుభవాలను సత్యనారాయణగారు చెపుతూవుంటే నుండె నీరయ్యేది.

కాలినడకపై దేశాటనం

సత్యనారాయణగారు, మిత్రులు కలిసి ఉత్తర హిందూస్థానములో కాలినడకన దేశాటనం చేశారు. వారు ఆరావళీపర్వత ప్రాంతముల ప్రకృతివైచిత్ర్యములు ఆసాంతా యెల్లారా గులహాయముల చిత్రకళా నైపుణ్యము యింక నెన్నో విశేషములు వర్ణిస్తూవుంటే కన్నులకు గట్టినట్లుండేది.

సత్యనారాయణగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీకి కార్యదర్శిగా పనిచేసి 1922 ముందలు కొంతకాలము బెజవాడలో నున్నారు. ఆ కాలంలోనే వీరు కొన్నివ్యాసాలను గ్రంథాలను వ్రాశారు. ప్రపంచమునందు వివిధదేశములలో స్వాతంత్ర్యము కోసము జరిగిన ఉద్యమాలచరిత్రను రచించి కృష్ణాపత్రికలో ప్రకటించారు. ఫ్రెంచి విప్లవచరిత్రను వ్రాశారు గాని శ్రీ కాళేశ్వరరావుగారిచరిత్ర ముందుగా అచ్చుపడుట వల్ల దానిని అచ్చువేయలేదు.

రచించిన గ్రంథాలు

సత్యనారాయణగారు 1925 లో రచించిన బౌద్ధమహాయుగమును ఫాహియాన్. భారతపర్యటన విజ్ఞానచంద్రికా గ్రంథమాలలో ప్రకటించబడిన సుప్రసిద్ధ గ్రంథాలు. మనజాతికి అవమానకరంగా వుండే అంశాలతో ఆంగ్లచరిత్రకారులు రచించిన అబద్ధపుచరిత్రలను ఖండించి యథార్థచరిత్రను బయటికి తీయడంలో సత్యనారాయణగారిది అందెవేసిన చెయ్యి. దేశచరిత్ర అడ్డినే ది ప్రజలలోని జనదేశవేషభాషలపైన అభిమానాన్ని భక్తిని పుట్టింపజేసే వీరచరిత్ర అని సత్యనారాయణగారి ఆశయం. మన దేశచరిత్రలోని ఘట్టాలను ఇతర దేశచరిత్రలోని ఘట్టాలతో పోల్చి చూపడంలోను చరిత్రాంశాలను రసవంతంగా వర్ణించడంలోను వాటివలన మనము గ్రహించవలసిన సంగతులను వివరించడంలోనూ సత్యనారాయణగారు నిరుపమానమైన కౌశలం చూపించారు. వీరి రచనలు చదువుకుంటూవుంటే తిలకుగారి ఉపన్యాసాలు విన్నట్లు, ఒక వీరగీతం వింటూవున్నట్లు దేశాభిమానం పొంగి పొరలుతూ వుంటుంది. చరిత్రరచనలో ఒక అపూర్వమైన మార్గాన్ని చూపించారు సత్యనారాయణగారు.

న్యాయవాదవృత్తి

ఉండవల్లిగుహలను గురించి వీరు 1924 సంవత్సరం కార్తికమాసం భారతిలో వ్రాసిన అద్భుతవ్యాసమే ఉండవల్లి జీర్ణగుహాల యోద్ధరణసంఘస్థాపనమును తరువాత ఆ గుహలను చక్కబరచుటకును కారణమైనదని చెప్పినచో వీరి రచనాపటిమ యెటువంటిదో మీరు కొంతవరకు గ్రహించగలుగుతారు. సత్యనారాయణగారు 1925 లో బి. ఎల్. పరీక్షకు చదివి కొద్దిరోజులు బెజవాడలోనుండి తరువాత భీమవరంలో న్యాయవాదివృత్తిని ప్రారంభించారు గాని భాషాసేవను మానలేదు. ఆంధ్రదేశచరిత్రలో జరిగిన పరిశోధనలను త్రోడీకరించి వీరిటివల ఆంధ్రాంధ్ర మనే గ్రంథాన్ని వ్రాశారు. గాని అది అచ్చుకాకుండానే స్వర్గస్థులైనారు.

చిన్నపిల్లలకోసం వీరు ఇటీవల క్రిందితరగతులచరిత్ర వాచకాలను రచించి ప్రకటించారు. ఇంకా పైతరగతుల వాచకాలుకూడా వ్రాశారు గాని ప్రకటించలేదు. ఇలాంటి స్థితిలో వారికి ఆరునెలలకిందట గడుపులో (Pancreatic duct ను చుట్టుకుని) ఒక గుల్మము బయలుదేరి శస్త్రచికిత్సకు లోనుగా తీర్థశిక్షని వారించి ఆహారము తినకుండచేసి శరీరమును సిద్ధంపరచి ప్రాణము తీసినది. వీరు తమ సోదరులను, భార్యను, బిడ్డలు ఆడపిల్లలను దుఃఖార్ణవంలో ముంచి స్వర్గస్థులైనారు. వీరిమరణము వీరి కుటుంబమునకు బంధుమిత్రులకు గాక ఆంధ్రుల కందరికీ దుఃఖకరమైన సంగతి.

ఆంధ్రసంస్థానాలను బ్రిటిష్ ఇండియాలో కలపవలెను

దివితాలూకా ఆంధ్రమహాసభ తీర్మానాలు

మాదేను, మే 17:—

పై మహాసభ యీ రోజున వుదయము శ్రీ కొడాలి శివరామకృష్ణారావుగారి అధ్యక్షతక్రింద జయప్రదముగ జరుపబడెను. తాలూకాలోని చుట్టు ప్రక్కల గ్రామముల నుంచి అనేకమంది విచ్చేసి సభలో పాల్గొనిరి:—

దివితాలూకా ఆంధ్రసభ కార్యదర్శి శ్రీ మాడేటి రామచంద్రరావుగారు ఆహ్వాన సంఘ అధ్యక్షోపన్యాసము చదివిరి. తిరుపతి శ్రీ తేళుమళ్ల రామచంద్రరావు యం. ఏ. బి. యల్. గారు సభను ప్రారంభించిరి.

తీర్మానములు

అధ్యక్షుని ఉపన్యాసానంతరం సభలో ఈక్రింది తీర్మానము గానింపబడెను.

(1) ఆంధ్రదేశములోనున్న బంగినిపల్లి, సందూరు, కలహంకి సంస్థానములు దగ్గరలో నున్న స్వదేశసంస్థానములతో కలుపవలదని యు బ్రిటిషురాజ్యాంగభాగములను కర్నూలు, బళ్లారి, విశాఖపట్నం జిల్లాలలో వెంటనే కలుపగలందులకు సెంట్రల్ గవర్నమెంటువారిని కోరుచూ తీర్మానించడమైనది.

(2) తమిళ దేశస్థులకు ప్రత్యేకముగా తిరుచునాపల్లి రేడియోస్టేషనుగలదు గాన ఆంధ్రదేశమధ్యయందు ప్రత్యేకముగా రేడియోస్టేషను నిర్మించునరకు మద్రాసురేడియోలో కచేరీలన్నిటిలో అరవలకే ప్రాధాన్యమిచ్చుచున్నందున సదరువిషయమై ఆంధ్రవిద్వాంసులు రేడియోవారికి విజ్ఞప్తి పంపినను లెక్కచేయకుండులకు ఇందువిషయమై రేడియోవారిచర్యను నిరసించుచూ ఇకముందైనను మద్రాసురేడియో ప్రోగ్రామ్‌లన్నింటిలో క్షి అయినను ఆంధ్రులకు ఇవ్వమని కోరుచూ తీర్మానించడమైనది.

(3) కొందరు దాక్షిణాత్యులు త్యాగయ్యగారికీర్తనలు మానివేశి అరవభాషలోనున్న కీర్తనలకు మాత్రమే పాఠశాలలోను రేడియోలలోను సంగీతకచేరీలలోను ఇవ్వమని కోరుచూ చేయుచున్న ప్రచారమును ఖండించుచూ త్యాగయ్యగారి తెలుగు కీర్తనలకు లోగడ ప్రాధాన్యము ఇవ్వగలందులకు తమిళదేశస్థులందరిని హెచ్చరించడమైనది.

హిందూపురములో కాగితం కరువు

హిందూపురం, మే 18:—

ఈ పురమున కాగితములకు గొప్ప కటువేర్పడినది. బజారులో పాత వార్తాపత్రికలధర మణుకు 1 కి 12 రూపాయలపైగా పెరిగిపోయినది. స్థానికహైస్కూళ్లలు విద్యార్థులకు ఈటూరి పరీక్షలకు కాగితములు దొరకనందున పలకలనే వాడిరి. విద్యార్థులకు ముఖ్యంగా కావలసిన నోటుపుస్తకములు ఈపురమున దొరకడములేదు. ఒకకేళ దొరికినను ఒకటికి పదిరెట్లు వెలపెట్టి విద్యార్థులీ క్లిష్టపరిస్థితులలో కొనలేకున్నారు.

బియ్యం సప్లయి

ఈపురమునకు మొన్నటిరోజు బెజవాడనుండి కొన్ని వందల బస్తాలబియ్యము వచ్చియున్నది. రూ 1 కి 8½ శేర్ల ప్రకారము వర్తకులు విక్రయిస్తున్నారు. (స్వ. వి.)

ధాన్యం రవాణా చేయు ప్రయత్నించినందుకు అరెస్టులు

పెద్దాపురం, మే 19:—

నిన్నను పోలీసువారు తుని కాపురస్థులు శ్రీ చెర్లా సూర్యనారాయణను, మరి ఎనుముడుగురు మిత్రవార్లను, ధాన్యము విశాఖపట్నపు జిల్లాకు ఎగుమతిచేయుచున్నారనే నేరముకు అరెస్టుచేసి స్థానిక డెప్యూటీ కలక్టరు శ్రీ కృష్ణస్వామి పిళ్లెగారి వద్దకు హాజరుపర్చిరి. వారు జామీనుకొరకు ధరఖాస్తు చేయగా 25-5-43 తేదీకి వాయిదా వేసిరి. (స్వ. వి.)

శ్రీ వేపా రామకృష్ణగారు

గుంటూరు, మే 18:—

గుంటూరు గవర్నమెంటు ట్రేయినింగు స్కూలు, హెడ్డుమాష్టరు డా॥ వేపా వీరవాసరసింహము ఎం. ఏ. గారి కుమారుడు శ్రీయుత వేపా రామకృష్ణగారు బి. యస్. సి. (హానర్సు) పరీక్షనందు మద్రాసు విశ్వవిద్యాలయములో మొదటిర్యాంకులో ఉత్తీర్ణులై, ఉత్తీర్ణులైన అందరు విద్యార్థులలో మార్కులలో పట్టి మొదటి స్థానము సంపాదించినారు.

వీరు తిరుచునాపల్లి కళాశాలలో చదివినారు. (స్వ. వి.)

బెజవాడలో యిల్లు సోడా

బెజవాడ, మే 18:—

బెజవాడలో మంచిపిల్ల చిట్టిగారి ఇంటిని పోలీసువారు సర్చిచేసిరి. కాని ఏమీ కనుపడలేదు. (స్వ. వి.)

అ. భా. కమ్యూనిస్టుపార్టీ సమావేశం

పార్టీ బలం ఆశయాలుగూర్చి కార్యదర్శి నివేదిక

బొంబాయి, మే 20:—

భారత కమ్యూనిస్టుపార్టీవారి మొదటి సమావేశం యీవారాళ బొంబాయిలో జరిగింది. బ్రిటను కమ్యూనిస్టుపార్టీవారున్ను, దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీవారున్ను, సి. రాజగోపాలాచారి భారత అసెంబ్లీసభ్యుడు ఎం. ఎన్. జోషీగార్లున్ను, వెరపాలలలో రాజకీయ ఖైదీలుగావున్న బి ఎన్. ముఖర్జీ నరజిత గార్లున్ను, చిటగాంగు ఆయుధాగార దాడికేసులోను అంతర్జాతీయ కుట్రకేసులోను అరెస్టు చేయబడి బెంగాలులో వేరువేరు జైళ్లలో ఖైదీలుగా వుంచబడిన వారున్ను పంపిన తంతివార్తలను ప్రధాన కార్యదర్శి పి. సి. జోషీగారు సభలో చదివారు.

బ్రిటను కమ్యూనిస్టు పార్టీవారి తంతివార్త

పార్లమెంటు సభ్యుడు విలియం గాలెచరు, హారీపోలిటు, ఆర్. పామదత్తు, విలియం రస్టుగార్ల సంతకాలతో ఈ క్రింది సందేశాన్ని బ్రిటషు కమ్యూనిస్టుపార్టీవారు పంపారు:—

ఇండియాలో యేర్పడ్డ అవస్థంభనమును వెంటనే తొలగించవలెను. రాజకీయ ఖైదీలనందరిని వెంటనే వదలివేయవలెను. ఇండియా దేశం మిత్రమండలి దేశాలవారికి మిత్రదేశంగానే వుంది గనక త్వరలోనే యిండియాలో జాతీయ ప్రభుత్వమును యేర్పరచేందుకు బ్రిటను దొరతనంవారు భారతరాజకీయ నాయకులతో మళ్లీ రాయబారాలను జరపవలెను. ఇవన్నీ సరవేరుటకు బ్రిటను యిండియా దేశాలవారు మనఃపూర్వకంగా కలసి పనిచేయవలెను. బ్రిటనుదొరతనమువారు యిండియావిషయంలో అవలంబిస్తున్న పద్ధతిని వారు పూర్తిగా మార్చుకోవాలని వారిని వత్తిడిచేయడానికి బ్రిటనులో లేబరుపార్టీవారున్ను డిమోక్రెటికుపార్టీవారున్ను కొప్పు ఆందోళనమును జరిపేలాగు బ్రిటనులో కమ్యూనిస్టుపార్టీవారు వీరిని ప్రోత్సహింపచూస్తూనే వుంటారు. ఇండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించవలెనంటే యిండియా ప్రజలందరున్ను జాతీయభావమును కలిగియుండవలెను. ఇండియాలో ప్రజలందరున్ను పూర్తిగా యేకీభవించవలెను. మీపార్టీ నాయకులు యిండియాలోవున్న దేశభక్తుల సందరిని కూడగట్టుకొని వస్తారని మా పార్టీవాడు నమ్ముకున్నారు.

దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీ తంతివార్త

ద. ఆఫ్రికా కమ్యూనిస్టు పార్టీవారి క్రింది తంతివార్తను పంపారు:—

దక్షిణాఫ్రికాలో యూరోపియులు నివసిస్తున్న ప్రాంతాలలో భారతీయులు నివసించగూడదని యిటీవల యూనియను పార్లమెంటువారు చేసిన చట్టములపట్ల దక్షిణాఫ్రికాలో వున్న భారతీయులందరున్ను కూడా ఆసమ్మతిని తెలుపుతున్నారు. విజయముకొరకున్ను స్వాతంత్ర్యముకొరకున్ను దక్షిణాఫ్రికా యిండియాదేశాలవారు యేకీభవించి పనిచేయవలెనని కోరుతున్నారు.

కార్యదర్శి నివేదిక

ఎనిమిదేళ్లక్రితం యిండియాలో భారత కమ్యూనిస్టుపార్టీవారిసభ జరిగింది. దరిమిలాను యిప్పటివరకున్ను మళ్లీ పక్కసారియైనా పార్టీసభ జరగలేదు. ఈవారాళ తిరిగి మొదటిసారి సభ ప్రారంభమయింది. అని సభలో కార్యదర్శి చెప్పారు. 15 యేళ్లక్రితం యీ పార్టీలో 100 మంది సభ్యులుకూడా వుండలేదు. ఇప్పుడు 16000 మంది సభ్యులున్నారు. ఇండియాలోని రాజకీయపక్షాలలో జనసంఖ్యలో మొదటిది కాంగ్రెసు రెండవది. ముస్లింలీగు, మూడవది కమ్యూనిస్టుపార్టీ ఈ 15 యేళ్లలోను యీ పార్టీ మూడవస్థానమును బడయగలిగింది. పరిశ్రమాలయాలలో పనిచేస్తున్న కార్మికులు మూడులక్షలమందినీ, నాలుగులక్షలమంది రైతులన్న, 39 వేలమంది విద్యార్థులున్న, 41 వేలమంది స్త్రీలున్ను, రెండుగార్డులు 32000 మందినీ మొత్తం 8,12,000 మంది మూలబలంగా వున్నారు. 2637 మంది కమ్యూనిస్టుపార్టీకి తమకౌలుదనంతను యీ పార్టీ కార్యాలయమిత్తమే వినియోగిస్తున్నారు అని కార్యదర్శి చెప్పారు.

పార్టీ ఆశయం

పార్టీ ఆశయాలనుగురించి కార్యదర్శి తమ నివేదికలో ఇట్లు చెప్పిరి.

ఇండియాలో జాతీయప్రభుత్వం యేర్పడవలెనంటే యిండియాలోవున్న ప్రతిజాతివిన్నీకూడా స్వయంనిర్ణయాధికారం వుండవలెను. లేకపోతే జాతీయప్రభుత్వం యేర్పడదు. గనక యీమూలసూత్రంమీద ఆగాం పక్షి కాంగ్రెసు ముస్లింలీగు పార్టీలను యేకీభవింపజేయడానికి కమ్యూనిస్టుపార్టీవారుగట్టి ప్రయత్నమును చేస్తున్నారు. పాస్తులను నాశనంచేయడం, కుట్రలు (ప్రభుకాలం) మొదలైనవాటి దేశభక్తులందరున్ను కూడా నిష్కర్షగా నిరసించవలెను. జాతీయనాయకుల విడుదల, ప్రజల కందరికిన్నీ ఆహారపదార్థాలు సరిగా లభించేలాగు చేయడం మొదలైన విషయాలలో కూడా కమ్యూనిస్టుపార్టీవారు చాలా శ్రద్ధగా పనిచేస్తున్నారు. కార్మికులందరున్ను యేకీభవించి మనఃపూర్వకంగా యుద్ధానికి కావలసిన పరికరాలన్నిటిని విస్తారంగా తయారుచేయవలెను. రైతులందరున్ను యేకీభవించి దేశంలో పంటలు యింకా అనేకరెట్లు అధికమయేలాగు చెయ్యవలెను. ఈ విషయాలలో కూడా ఈ పార్టీవారు చాలా శ్రద్ధగా పనిచేస్తున్నారు. దేశరక్షణ యేర్పాటులు సమగ్రంగా వుంటే జపాను జర్మనీ మొదలైన శత్రుదేశాలవారికన్ను ఇండియాలోని ప్రజలకు అపాయం కలగదు, బ్రిటిషు సామ్రాజ్యవాదుల పరిపాలనకింపవున్న ఇండియాదేశం మళ్లీ భారతీయుల స్వాధీనంఅవుతుంది అని కమ్యూనిస్టు పార్టీవారు దృఢంగా నమ్ముతున్నారు.

చెన్నపురి ఆంధ్ర మహాసభ
కూచిపూడి పార్టీవారిచే (రాఘవయ్య, సామ్రాజ్యం, సత్యనారాయణమూర్తి, మిత్ర, కమలాకుమారి, బాల)
22-5-43 శనివారం సా॥ 6 గం॥లకు
వీ. పి. హాలులో
భరతనాట్యము
గానింపబడును.
రేట్లు: పురుషులకు రు. 5, 3, 2, 1, 0-8-0.
స్త్రీలకు రు. 3, 2, 1, 0-80-.

రు 10,000 ల విలువగల
గడియారాలు ఉచితంగా ఇవ్వబడును
సుప్రసిద్ధమైన మా జాహ్రీ - హుసాన్ (రిజిస్టర్డు) శరీరంమీద ఎక్కడున్న వెంట్రుకలన్నీ నామర్లీ రాకుండా పోగొట్టుతుంది ఒక్కబుడ్డివెల రూ. 1-15-0. పోస్టేజి వేరు. మూడుసీసాలు ఒకేసారి కొనువారికి తగ్గింపు ధర రూ 5 లు. ఈ ఔషధ ప్రచారానికి ఒక్క సీసాకు ఒక ఫ్యాన్సీ రిస్టువాచ్, ఒకతులం న్యూగోల్డు ఉచితం.
మరా:—సరకు నచ్చకపోతే వాపసు చేయవచ్చును. 3 సీసాలు ఒకేసారి కొనువారికి నాలుగు రిస్టువాచీలు, నాల్గుతులాల న్యూగోల్డు, పోస్టేజి ఉచితము. K (2-82)
AMAR AYURVEDIC PHARMACY,
Halka No. 22 (A. Pt.) Amritsar.



శాంతిఆశ్రమం, తణుకు పశ్చిమగోదావరి జిల్లా.
ఏజంటు:
శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు.

ఈ వారపు చిత్రాలు

తెలుగు:
వెల్లింగ్టన్—"భాగ్యలక్ష్మి"
క్రౌన్—"బాలనాగమ్మ"
సెలెక్టు—"భక్తపోతన"
బ్రాడ్వే—"పార్వతీ కళ్యాణం"
అరవం:
కినిమా సెంట్రల్—"అరాచ్చిమణి"
సన్—"మనోన్మణి"
సరస్వతి—"ఆర్యమాల"
గెయిటీ—"కన్నగి"
పారగన్—"నెకండు గ్రేట్‌వాల్"
రీగల్—"సభాపతి"
హిందీ:
ప్రభాత్—"జమీందార్"
స్టార్—"చౌరింఘీ"
సాగర్—"మరియాన్"
ఇంగ్లీషు:
ఎల్‌ఫిన్‌స్టన్—"The Navy Comes Through"
న్యూగ్లోబ్—"Lady in a Jam"
మినర్వా — "The Bride Came C. O. D."
కాసినో— "Tarzan's New York Adventure"
రాక్స్—"Blood anb Sand"
వెస్టుఎండ్—"Desert Victory"

Wr. 2 (India)
ఇండియా ప్రభుత్వంవారిచే ప్రకటింపబడినది
సముద్రమునుండి కొట్టుకొనివచ్చి, రిసీవరు ఆఫీసములో నుంచబడిన సామానుల గురించి నోటీసు

సామానులు, వాటి మీద నున్న గుర్తులు (ఏమైనా వుంటే) వివరములు	దొరికిన ప్రదేశము	ఎప్పుడు దొరికినది	అంచనావేయబడిన విలువ	ఎక్కడ వున్నది	వివరాలు
(1) కీపాలు - 12 (2) చిన్నవి పెద్దవి కొయ్య బల్లలు-200 (3) పలకలు బిగించబడిన టిన్నులు-2 (4) టిన్నులు-3 (5) 6" బోల్టు మేకులు-69 (6) 8" ,, ,, 30 (7) 1' ,, ,, 19 (8) 10" ,, ,, 11 (9) వామర్లు 1½ వీశెలు (10) రాగి మేకులు 61 (11) రెండు కంతులుగల బోల్టుమేకులు-4 గుర్తులు లేవు.	పల్లెకుమ్మల పాలెం, పాంసలదీవి సముద్ర తీరాల వద్ద.	14/10/42	150/-	బందరు తాలూకా ఆఫీసు	

(సం.) టి. మణ్యుగం,
రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, బందరు.

వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0
మన ఆంధ్రులు తెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేక భాషలు తెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచే భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాలికోలైండు. రు 6/- నుండే పంపి రైలుస్టేషన్ తెలుపువారికి ఖర్చులుభరించి పుస్తకమంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

5-వ ఆఖరువారం
21—5—43 శుక్రవారం నుంచి ★ 'స్టార్' లో ★ 21—5—43 శుక్రవారం నుంచి
ఫజలీ బ్రదర్సువారి సంగీతమయ చిత్రం
చౌరింఘీ
నటీనటులు:- అనిస్, మెహతాబ్, అంజాద్, నజీర్ ఖాస్మీరి.
ప్రతిరోజు సాయంత్రం గం. 6-15, రాత్రి 9-30 లకు.
శని, ఆదివారాలలో మధ్యాహ్నం గం. 3-15 లకు మ్యాటినీలు.
"ముశైరా" కూడా ప్రదర్శింప బడుచున్నది.
వాచ్చేవారం:—హిందీ పిక్చర్సువారి "కల్ జగ్"
అనూరాధ, అజారి, కుమార్, నజీర్, గోపీ నటించినది.

ప్యారగన్ టాకీస్‌లో
గొప్ప ప్రారంభం
ది 28—5—43 శుక్రవారం నుండి
ప్రగతీవారి
హరిశ్చంద్ర
(కన్నడం)



సీలు చేసిన
గుడ్డ సంచులలో
శుభ్రముగా
నుండును.

STANES
NILGIRI COFFEE
ROYAL EXTRA BOLD
S&Co
TRADE MARK

Stanes

స్టేన్సు
శ్రేష్ఠమైన ప్రత్యేక నీలగిరి ముడి
కాఫీ

మీరు స్టేన్సు అర్తరుయిస్తే సాటిపోరు. మీకు మంచి కాఫీ కావలసుకుంటే మీ దాపున నున్న స్టాకిస్టుదగ్గర 3 కే 7 పౌనుల సంచులకు కొనుక్కోండి. అనివార్యమైన నిర్బంధములవలన, మా స్టాకిస్టులను నరిగా సరఫరా చేయజాలకుంటిమి. బహుసంఖ్యాకులను మాభాగీదారులందరు కోర్కోరుచున్నారు. త్వరలో అవకాశము అభించబడుచుండెడి ప్రశస్తమైన కాఫీపత్తులు 3 కే 7 పౌనుల సీలుచేయబడిన సంచులకు సరఫరా చేయుదుము.

టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,
మానేజింగు ఏజంట్సు,
ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ,
లిమిటెడ్, కోయంబత్తూరు.

ఏజంట్సు:—
మెసర్సు విశ్వం బ్రదర్సు,
12 అండ్ 13, వైనాబజారు, మద్రాసు.
కమిషన్ బజారు, వెల్లూరు.

ది ప్రొవిన్స్ స్టోర్సు, లిమిటెడ్, కోయంబత్తూరు.
ఆర్యుగం అండ్ కో, కాగోనేవన్, నాత్తికైట్సు,
కెట్టిపాలం పోస్టు, తిరుచినాపల్లి.
ఎం. అలగప్ప, మర్చెంటైల్ యేజంటు,
కైవేస్టిడన్ హౌసుమాన్‌కాయిల్‌రోడ్, కుంబకోణం.
వి. కే. రామజాలన్, జనరల్ మర్చంటు, తిరువన్నేవెలి.
ఎ. ఆర్. హరిహరన్, వెంకిటాయి, దాసై, తిరువేంద్రం.

"లివరైట్"
పిల్లలకడుపులో బల్లవ్యాధికి

పోడిమితో సరియైన
బిడ్డల
ఆహారము

పాలలో పాలుగాని, చక్కెరగాని కలప నక్కరలేదు. వేడి నీళ్లలో కరిపిన చాలును. అందుచేత యిది మీకు కావలిసినట్టి, పోషిమునైన చిన్నపిల్లల ఆహారము.
వర్తకులందరివద్ద దొరకును.
ప్రొప్రయిటర్లు ధరలను పెంచలేదు.

Sunshine
Glaxo
నెస్లే ప్రొడక్ట్స్ లిమిటెడ్ GS

ఇండియాలో అన్ని చోట్లను
సరకు బాగా దొరకుచున్నది

ఒకసంవత్సరంలో కలిగిన గొప్ప మార్పు

ట్యునీషియా విజయంపై గవర్నరు రేడియో ప్రసంగం

మదరాసు, మే 21:—

ఈ వారం సాయంకాలం మదరాసు గవర్నరు ట్యునీషియా విజయం గురించి మదరాసులోని రేడియో స్టేషనుద్వారా గావించిన ప్రసంగం ఈదిగువ ప్రకటింపబడినది.

1942 ఏప్రిలు

1942 ఏప్రిలు నెలాఖరున నేను యుద్ధము నుగురించి ఒక ప్రకటన గావించియుంటిని. అపుడు పరిస్థితులు చాలా అంధకారబంధురంగానే వున్నాయి. అపుడు యిండియా దేశమంతటను ముఖ్యంగా మదరాసు ప్రెసిడెన్సీలోను అధికమైన ఆందోళనమును కలిగించేస్థితి యుండెను. మలయా బర్మా దేశాలను జపానువారు వశపరుచుకున్నారు. విశాఖపట్టణంమీదను కాకినాడమీదను బాంబులను వేశారు. మదరాసులో కూడా జపాను విమానాలు కనబడ్డాయని మదరాసులో విమానదాడి హెచ్చరిక జరిగింది. జపానువారు వెంటనే మదరాసు సముద్రతీరంమీద దాడి ప్రారంభిస్తారని నమ్మడానికి తగిన కారణాలు కూడా అప్పుడు కలిగాయి. యితర రంగాలలో కూడా మిత్రమండలివారికి శత్రువులవల్ల ఒత్తిడి చాలా అధికమయింది.

జపాను విజృంభణ

జపానువారు పసిఫికు సముద్రమునందంతటా నిరంకుశాధికారమును వహిస్తారనిన్నీ ఆస్ట్రేలియామీదికి యుద్ధానికి వెళతారనిన్నీ నమ్మడానికి అప్పుడు బలమైన కారణాలు కలిగాయి. అందువల్ల పసిఫికు రంగంలో అమెరికా, ఆస్ట్రేలియా, డచ్చిదేశాలసేనలు జపానువారిసేనతో తీవ్రంగా యుద్ధం చేశాయి. ఆరోజులు నిజంగా అంధకారబంధురమైనవే.

ఐరోపాలో స్థితి

యూరపులో పశ్చిమరంగంలో బ్రిటిషువారి విమానాలు జర్మనీమీద బాంబులను వేయడంమాత్రమే అప్పుడు జరిగింది. జర్మనీవారితో యుద్ధంచేయగలస్థితిలో అప్పుడు బ్రిటిషుసేనలు వుండలేదు. యూరపులో పశ్చిమరంగంలో జర్మనీ సేనలకున్నూ రష్యా సేనలకున్నూ తీవ్రమైన యుద్ధం జరిగింది. మహాశూరులైన రష్యావారు రష్యాలో చాలా వెనుకకు పోవలసి వచ్చింది. ఉత్తరాఫ్రికాలో స్థితి కూడా నిర్ధారణ లేకుండేనేవుంది. అట్లాంటికు సముద్రంలో శత్రువుల జలాంతర్గాములను (యు బోట్సు) నాశనం చెయ్యడానికి బ్రిటను అమెరికా దేశాల నౌకాదళాలువారు మిక్కిలి కట్టిప్రయత్నం చేసినా కూడా ఆపని సంతృప్తికరంగా జరగలేదు. ఈ రెండు నౌకాదళాలున్న ప్రపంచంలో అన్ని ప్రాంతాలలోను యుద్ధం ఆరంభం అయినప్పటినుంచి నిన్నటివరకు చాలా పనులను చేస్తూనే వున్నాయి.

గొప్ప మార్పు

ప్రపంచపరిస్థితులలో అప్పటిస్థితికి యిప్పటిస్థితికి చాలా వ్యత్యాసం వుంది. ఈ యేడాదిలో పలు మిత్రమండలికి అనుకూలంగా మిక్కిలి గొప్పమార్పు జరిగింది. పసిఫికు సముద్రంలో అనేకసారులు విరామం లేకుండ జపానువారి నౌకాదళాలను మిత్రమండలివారు నాశనం చేశారు. జపానువారి ఆశలన్నీ ఆడుగంటాయి. చీనాలో చీనావారు జపానువారిని మిక్కిలి తీవ్రంగా ప్రతిఘటిస్తూనే వున్నారు. బ్రిటను అమెరికా విమానదళాలు జర్మనీ మీదను జర్మనీవారి స్వాధీనంలో వున్న దేశాలమీదను విస్తారంగా బాంబులను వేసి అధికమైన నష్టమును కలిగిస్తున్నారు. రెండు లోజులక్రితం జర్మనీలో మిక్కిలి పెద్దవైన రెండు ఆనకట్టలను నాశనంచేశారు. దీనివల్ల జర్మనీవారి పరిశ్రమలకు ప్రబలతమమైన నష్టం కలిగింది.

రష్యాలో కాకసస్, స్టాలిను గ్రాడు మొదలైన ప్రాంతాలనుంచి రష్యావారు జర్మనులను తరిమేశారు.

ఉత్తరఆఫ్రికాలో రెండులక్షల మంది ఖైదీలు

ఉత్తరఆఫ్రికాలో మొదట చాలాకాలం నౌకామిత్రమండలికి పరిస్థితులు చాలా ప్రతికూలంగానే వున్నాయి. సిరినాయికానుంచి అలెగ్జాండ్రియాకు 50 మైళ్ల దగ్గరవరకున్న మిత్రమండలి సేనలకు వెనకకు రావలసి వచ్చింది. చివరకు చక్రం తిరిగింది. లిబియా త్రిపోలీసునుండా బ్రిటిషుసేనలు ట్యునీషియాలో ప్రవేశించాయి. అక్కడవున్న అమెరికా ఫ్రాన్సు దేశాలసేనలు కలుసుకున్నాయి. మొత్తము వాను ఆర్మిము అయిన జర్మనీ సేనానాయకత్వంకింద పోరాడుతున్న జర్మనీసేనలను పూర్తిగా నిర్మూలించి సముద్రంలోకి తరిమేశాయి. అక్కడి మిత్రమండలివారు రెండులక్షల మందిని ఖైదీలుగా పట్టుకొన్నారు.

అరులక్షలమంది హతులైనారు

ఈమధ్య లిబియా ట్యూనీషియా రంగాలలో ఆరులక్షలమంది జర్మనులు హతులైనారు. ఆఫ్రికా ఖండంలోనుంచి శత్రువులందరిని పూర్తిగా తరిమేశారు. అందువల్ల సుధ్యధరాసముద్రంలో స్వీయరులరాకపోకలకు యిటుపైని నిరాఘాటంగా జరుగుతాయి. బ్రిటిషువారి మొదటి సేన, ఎనిమిదవ సేన ప్రవేశించిన యీసేనలన్నీ కూడా మిక్కిలి ప్రశంసనీయంగా శత్రువులతో పోరాడాయి. ఎనిమిదవ సేన అగ్రస్థానమును బడయగలిగింది. ఈదేశంలో చాల సామగ్రులుకూడా దొరికాయి. ఈసామగ్రులను యీసైనికులను యితర రంగాలలో మిత్రమండలివారు వుపయోగిస్తారు.

ఇటుపైని శత్రువులే హడలిపోతూవుండాలి గాని మిత్రమండలివారు హడలిపోతూవుండక్కరలేదు.

భారతసైనికుల ప్రశంస

ఉత్తరాఫ్రికాలో భారతసేనలు మొదటినుంచిన్నీకూడా మిక్కిలి ప్రశంసనీయంగానే పనిచేశాయి. ప్రతిరంగంలోను ప్రతిసేనానులున్ను భారతయోధుల ధైర్యసాహసాదులను మిక్కిలి అధికంగా ప్రశంసిస్తూనే వున్నారు. ఉత్తరాఫ్రికాలో వీరి ప్రతాపం మిక్కిలి అధికంగా అన్ని దేశాలవారికిన్నికూడా విదితమయింది. చివరకు వక భారత సైనికదళంవారే జర్మను సేనానియైన వాను ఆర్మిమును పట్టుకో గలిగారని చెప్పగలిగినందులకు నేను చాలా గర్వపడుచున్నాను.

మిత్రమండలికే చివరకు విజయం కలిగింది

ఇప్పుడు ఉత్తరాఫ్రికాలో మిక్కిలి గొప్ప విజయం కలిగింది. ఈ రెండవ ప్రపంచయుద్ధంలో కూడా చివరకు మిత్రమండలికే అఖండవిజయం కలుగుతుందనినేను నిర్ధారణగా చెప్పగలుగుచున్నాను. ఇటుపైన కూడా మిత్రమండలివారు చాల శ్రద్ధగా పని చేస్తూనే వుండాలి. లేకపోతే మొదటికే మోసం వస్తుంది. అన్ని దేశాలవారున్ను పూర్తిగా యేకీభవించి దీక్షతో పనిచెయ్యాలి. కష్టాలకు వెనుదీయగూడదు. శత్రుదేశాలకు సంపూర్ణమైన నాశనం జరిగితీరుతుంది. పీకల్లు ప్రపంచానికి మళ్లీ యిటువంటి మహోపద్రవం యెన్నటికీకూడా కలుగదు.

రాకపోకలు

మదరాసు, మే 20:—

రివిన్యూ బోర్డు సభ్యుడు సి. ఐ. ఉడ్ గారు నిన్న ఉదయము ఉడకమండలము నుండి పబ్లికు హెల్తు డైరెక్టరు డా॥ ఆదిశేషయ్యగారు తిరుచినాపల్లి నుండి చెన్నపురికి వచ్చారు.

యం యస్. యం. రైల్వే తాత్కాలిక ఏజెంటు జనరలు మేనేజరు ఆర్. డి. కే. మెనార్డుగారు నిన్న రాత్రి గుంతకల్లుకు వెళ్లారు.

మద్రాసులో ట్యునీషియా దినోత్సవం

గవర్నరు మందిరం గైకొనుట

మదరాసు, మే 21:—

మదరాసులో నేటి ఉదయము సర్ థామస్ మన్రో శిలావిగ్రహము వద్ద ఒక గంటపైగా పెరేడు జరిగెను. గవర్నరు సర్ ఆర్థరు హోప్ గారు మందిరము గైకొనిరి. కాల్బలము, గుర్రపుదళము, టాంకులు, ఫిరంగులు, ఎ. ఆర్. పి సర్వీసులు సేవలో వారు ఫ్రంటు, ఉద్యోగులు, స్వతంత్ర కార్మిక పరుషువారు పాల్గొనిరి. మన్రో విగ్రహం ప్రాంతము రంగు జెండాలతోనూ, యూనియన్ జాక్‌లతోను అలంకరించబడెను. విమానప్రదర్శనముగూడా జరిగెను.

మిన్నులో విమానాలు విహారము చేశాయి. నేలమీద పడవలు నడచినవి.

ఆఫ్రికా విజయోత్సవం సందర్భమునందు రాయలు విమానదళం విమానాలు ఆరు నీటి విమానాలు రెండు పాల్గొన్నవి. వాటిలో మదరాసు పత్రికా ప్రతినిధులు పైకి లాంచింపబడిరి. పూరుచుట్టుపగిరి, ఐలండు గ్రౌండ్సు వద్ద గవర్నరు సైనిక పెరేడు దర్శించుచుండగా, క్రిందుగ ఎగిరి మరల పైకిపోయి విమానాశ్రయం చేరుకొనిరి.

మదరాసు విశ్వవిద్యాలయం

యుద్ధసేవచేసిన విద్యార్థులకు సౌకర్యాలు

మదరాసు, మే 20:—

మదరాసు విశ్వవిద్యాలయపు రిజిస్ట్రారు యిట్లు వ్రాయబడినాడు.

మదరాసు యూనివర్సిటీ తరగతులలో చదువుతూ శిక్షణకాలం పూర్తికాకముందు యుద్ధసేవలో చేరిన విద్యార్థులకు వారు మళ్లీ యుద్ధసేవానంతరం తిరిగివచ్చునపుడు పూర్తిచేయవలసిన కాలేజికోర్సును పూర్తి చేయనక్కరలేకుండగనే పరీక్షకు హాజరయ్యేందుకు అవకాశ మొసగునట్లు సిండికేటు తీర్మానించియున్నది.

మదరాసు యంటిఅద్దె కంట్రోలు ఉత్తరువు సవరణ

అద్దెకు యుండేవారు యిల్లుగదిలి పోవుటకు పూర్వం ఒకనెల నోటీసును యజమానికి యివ్వవలసి యుండెను. ఇనిమీదట రోజుల నోటీసు యిచ్చినచాలని యిపుడు యింటిఅద్దె కంట్రోలు ఉత్తరువు సవరింపబడెను. నోటీసుకాలం అంతమైన తరువాత కూడా అద్దెదారుడు అదేయింట్లో ఉండవలిస్తే అతడు అనుకొన్నంతకాలం యుండవచ్చును.

శ్రీనివాస అయ్యంగారి మృతవార్షికం

కీ॥ శే॥ శ్రీమాన్ ఎస్. శ్రీనివాస అయ్యంగారి మృతవార్షికము నిన్న సాయంతం లక్ష్మీపురం యువజనసమితివారు జరిపిరి. శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యఅయ్యరు, ఎస్. ఎం. పాజిల్, ఎస్. శ్రీనివాసరాఘవన్ గారలు, అయ్యంగారి దేశభక్తిని, ఉదారశీలమును ప్రశంసిస్తూ మాట్లాడారు. వారి స్మారకచిహ్నం వెలయించాలని ఫాజిల్‌గారన్నారు. సంతానంగారి వందనాలతో సభ ముగిసింది

చెన్నపురి ఆంధ్రమహాసభ

పై సభవారి యాజమాన్యమున రేపు 22 తేదీ సాయంత్రం 6 గంటలకు విక్టోరియా పబ్లికు హాలులో కూచిపూడి నాట్యబృందం యొక్క నాట్యప్రదర్శనం జరుగును.

ఓరియంటల్ యూత్‌లీగ

పై సంఘంయొక్క ప్రథమద్వితీయ వార్షికోత్సవాలు రేపు 22 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆదియప్పనాయకను వీధియందలి హిందూ గుడ్ టెంప్లార్సులీను భవనంలో జరుగును. మేయరు రా. బ. సి. తాడులింగం మొదల్యారుగారు అధ్యక్షతవహింతురు. శ్రీ యస్. శంకరన్ గారు సారస్వత సంఘాల ప్రయోజనంగూర్చి ఉపన్యసింతురు.

మదరాసు ధరలు

పేరుసెనగ

మద్రాసు, మే 21:—
(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు		
,, ,, ,,	95-0-0	96-0-0
పేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	178-0-0	
ఎక్సుపెల్లర్	184-0-0	185-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	18-0-9	
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	225-0-0	

పక్కెర

కాన్పూరు	43-7-6	43-11-9

మదరాసులో మంత్రివర్గం స్థాపన

గవర్నరుతో డా. వరదరాజులు నాయుడుగారి సంభాషణ

మదరాసు, మే 20:—

భారత హిందూమహాసభ ఉపాధ్యక్షుడు డాక్టరు పి. వరదరాజులునాయుడుగారు యీవారం మదరాసు గవర్నరుతో మదరాసులో కూడా మంత్రివర్గమును యేర్పరచడమునుగురించి మాట్లాడారు.

దేశంలో యేర్పడిన అవస్థంధనమును బట్టనే తొలగించడం ముఖ్యతమమైన కర్తవ్యంగా యిచ్చకు యేర్పడ్డదనియు మదరాసు ప్రెసిడెన్సీలో ప్రజల విశ్వాసమునకు పాత్రులైన వారితో కూడిన ఒక మంత్రివర్గమునాతీతమే యేర్పరచవలె ననియు ఈ ప్రెసిడెన్సీలో వున్న రాజకీయ పార్టీలలో దాదాపుగా అన్నిపార్టీలవారున్ను యీ విషయంలో సహాయం చేస్తారని నాయుడుగారు గవర్నరుకు వాగ్దానం చేశారని తెలిసింది.

మదరాసులో మంత్రివర్గమునయేర్పరచడమునుగురించి నాయుడుగారి రిజివరశీ జస్టిసుపార్టీ నాయకుడైన శ్రీ వి. రామస్వామి నాయకరు, ముస్లింలీగు నాయకుడైన అబ్దులు హమీదుఖాన్, చెట్టినాడు కుమారరాజా సర్ ఎం. ఏ. ముత్తయ్యచెట్టి, ఎం సి. రాజాగార్లు మొదలైనవారితో మాట్లాడారనికూడా తెలిసింది.

మైసూరులో సెక్యూరిటీ ఖైదీల విడుదల

బొంబాయిలో మద్రాసు కాంగ్రెసువారి అరెస్టు

బెంగుళూరు, మే 20:—

మైసూరు సంస్థానంలో వేరు వేరు చెరసాలలో సెక్యూరిటీ ఖైదీలుగా వుంచబడిన వారిలో 169 మందిని యేమరతులన్నులేకుండానూ 134 మందిని మరతులతోనూ మొత్తం 293 మందిని కదలవలసిందని మైసూరు దొరతనంవారు చెరసాలల అధికారులకు వుత్తరువులను పంపారు. 1943 ఏప్రిల్ నెలాఖరుకు 511 మంది సెక్యూరిటీ ఖైదీలు మైసూరు సంస్థానంలో వేరు వేరు చెరసాలలో వున్నారు. 1942 ఆగష్టు 9 వ తేదీకి దగ్గిలారు అరెస్టుచేయబడినవారిలో చాలామంది వద్ద పూచీకత్తులను పుచ్చుకొని వారి నివరకే వదిలేశారు. సెక్యూరిటీఖైదీల నందరినీ కూడా వదిలేస్తారన్న వదంతి నిరాధారమైన దనీ రూఢిగా తెలిసింది.

ఆర్. పి. అయ్యరుగారి అరెస్టు

బొంబాయి, మే 20:—

నేటి భారత కాంగ్రెసు సంఘంలో సభ్యుడుగావుండిన మద్రాసు కాంగ్రెసువాది ఆర్. పి. అయ్యరు గారిని బొంబాయిలో పోలీసువారు అరెస్టుచేశారు. అయ్యరుగారు మదరాసునుంచి బొంబాయి వచ్చారు.

వెరోలుమీద పోపతులాలుగారి విడుదల

పూనా, మే 20:—

పూనా చెరసాలలో సెక్యూరిటీఖైదీగా వుంచబడిన పోపతులాలు రామచంద్రపుగారి భార్యకు జబ్బుగా వున్నందున 15 రోజులు పెరోలుమీద ఆయనను యీవారాళ వదిలేశారు.

నలుగురు యువకుల విడుదల

సిల్చాటు, మే 20:—

ఆసాములో సిలహాటులో మునమగంజిలో పోలీసుస్టేషనుకు నిప్పు పెట్టారని పోలీసువారు నలుగురు యువకులమీద కేసు చేశారు. సెషన్సు కోర్టులో విచారణ జరిగింది. వీరిలో వకడు అప్రూవరుగా సాక్ష్యమిచ్చాడు. వీరు నిర్దోషులని జూరీలు యేకగ్రీవంగా చెప్పినందున వీరి నందరిని వదలవలెనని జడ్జి వుత్తరువుచేశాడు.

బెజవాడలో 144 వ సెక్షను ఆర్డరు పొడిగింపు

బెజవాడ, మే 18:—

బెజవాడలో హిందూ ముహమ్మదీయ కొట్లాటల సందర్భమున 27-5-48 తేదివరకు 144 సెక్షను ఆర్డరు పొడిగించబడినది. మరియు కొంతమంది ముహమ్మదీయులమీద కూడా 107 సెక్షను సి ఆర్. పి. సి. క్రింద కేసులు దాఖలుచేసిరని తెలియుచున్నది. (స్వ వి.)

నరసారావుపేట పురపాలక సంఘము

నరసారావుపేట, మే 18:—

గడచిన శనివారంనాడు శ్రీ నాగవరపు కృష్ణమూర్తిగారి అధ్యక్షతను పురపాలక సంఘమువారు సమావేశమై ప్రావిడెంటు ఫండులో నుండి రూ. 8005-0-0 రూపాయలు వెచ్చించి డిఫెన్సు వార్ బాండ్సు కొనుటకు తీర్మానించిరి. (స్వ వి.)

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.
In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—
R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. : : Tele: 'OVERMATCH.'

అనుభవపేటెంటు హోమియోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు హోమధములు. స్వల్పధరలు. రు 0-1-8 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమోపతివైద్యకళాశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు. 8/- కొలదిప్రతులుమాత్రమేగలవు.
N. B. కాగితము ధర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.
హోమోపతి మెడికల్ హాల్, కింతాడగోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

రైటు ఆనరబుల్ మార్కిస్ ఆఫ్ జెట్‌లాండ్ ఎక్సు సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ యిండియా, బెంగాలు గవర్నరుగా నున్నప్పుడు యిట్లు ప్రశంసించిరి:—

"నేను 1920 సం॥ జులై 17-వ తేదీన శక్తి ఔషధాలయము సందర్శించితిని, వారు ఔషధాలను ఫ్యాక్టరీలో భారీగా తయారు చేయడం చూచి బాలా ఆశ్చర్యపోతిని. మఫరరాబు, పురాతన శాస్త్రవిధులు ననుసరించి ప్రశస్తమయిన ఔషధాలను తయారు చేయించుచున్నారు."

మృతసంజీవని సుర

పిత్తానికి, అన్నిరకాల లివర్ వ్యాధులకు, నరాలబలహీనత మొదలైన వ్యాధులకు దివ్యమైన ఆయుర్వేద బలవర్ధకాసవము. గొప్ప జబ్బుచేసి కొంచెం కొంచెంగా కోలుకుంటున్నవారికి దివ్యంగా పని చేస్తుంది. పింటు రు. 2-8-0, క్వార్టు రు. 4-8-0, అది నీళ్లకువలె తెల్లగా నుండును.

అధ్యక్ష మధుర బాబూస్

శక్తి ఔషధాలయ, ఢాక్కా.

ఇండియా, బర్మాలలో అంతటా బ్రాంచీలు కలవు.

ప్రొప్రయిటర్లు:—మధురమోహన్, లాల్‌మోహన్, ఫణీంద్రమోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

GD/47



To the young man
in search of a career

There are many vacancies for men between the ages of 18 and 38 in the technical branch of the I. A. F. Training is free, the pay is good—starting at Rs. 60/- p.m. and rising to Rs. 265/- p.m. and chances of promotion excellent.

Vacancies also exist for clerks and aircrafthands. Clerks in the I.A.F. have a similar responsibility to that of clerks in civil life, but are first given free training in Air Force procedure. There are excellent prospects for men in this branch and pay starts at Rs. 60/- rising to Rs. 160/- per month.

Aircrafthands form the non-technical group. They carry out general duties, drive M.T. vehicles, and there are excellent opportunities to rise to the rank of Warrant Officer. Pay is from Rs. 40/- to Rs. 140/- per month.

For full particulars apply to the nearest Technical Recruiting Office.

INDIAN AIR FORCE

BANGALORE :	Cornwallis Barracks, Trinity Road.
BEZWADA :	"Sorab Manor", Bunder Road.
COIMBATORE :	Trichy Road.
MADRAS :	Pudupet Lines, Mount Road P. O.
TRICHINOPOLY :	Madura Road.
TRIVANDRUM :	Bharat Building, Railway Station Road.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.